# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 03, జులై 2024 16 పేజీలు




(ఫైల్)

2 లో..

# భట్టి ఇలాఖాలో రైతు ఆత్మహత్య

చనిపోతున్నామని మొరపెట్టినా అధికారులు పట్టించుకోలేదు

ఆత్మహత్యే శరణ్యమని మృతి చెందిన ప్రభాకర్ సెల్ఫీవీడియోలు ద్వారా కుటుంబంను ఆదుకోండి అంటూ విజ్ఞప్తి

భార్య అనురాధ ఫిర్యాదుతో పదిమందిపై కేసు నమోదు

కేసు విచారణ దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు

చింతకాని, జులై 2, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతన్నలు సుభిక్షంగా ఉండాలని, రైతు రాజ్యంగా చెప్పకునే ప్రభుత్వ పాలకుల మాటలు నీటి మూటలుగానే మిగలటమే కాకుండా ఏకంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇలాకాలోనే పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో చోటు చేసుకున్న విషయం తెలిసిందే. స్థానికులు, కుటుంబీకులు తెలిపిన వివరాలు మేరకు మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన బోజడ్ల వీరభద్రం, బొజడ్ల ప్రభాకర్‌రావులకు పొద్దుటూరు రెవెన్యూ పరిధిలో 276, 277 సర్వేనెంబర్లులో ఏడెకరాల పైచిలుకు భూమి ఉన్నదని ఈ భూమిలో మూడు ఎకరాల పైచిలుకు భూమి చెరువు శిఖం కింద పట్టా ఉందని దానిని ఎన్నో ఏళ్లుగా బోజడ్ల ప్రభాకర్‌రావు అనుభవిస్తున్నామని కుటుంబీకులు తెలిపారు. ఈ క్రమంలో బోజెడ్ల ప్రభాకర్ రావుకు సంబంధించిన మూడున్నర ఎకరాల భూమిని చెరువు శిఖం కింద భూమిని, ప్రభాకర్‌కు సంబంధించిన మూడు ఎకరాల భూమిలో గత వారం

16 లో..

మధ్యపేజీలో...



# టెన్షన్.. టెన్షన్..

-మన్యంకు వరద ముప్పు

-గత సీన్ రివర్స్ అయితే ..?!

-కీలకం ఈ రెండు నెలలు

భద్రాచలం, ప్రభాతవార్త : వర్షాకాలం వచ్చేసింది. ఏజెన్సీకు వరద ముప్పు ఉంది. సర్వత్రా టెన్షన్ మళ్ళీ మొదలైంది. జూలై, ఆగష్టు నెలలే కీలకం. వరదల నుంచి ఏజెన్సీను రక్షిస్తామన్న పాలకుల హామీ అటకెక్కింది. 2022 వరకు భీభత్సం సీను రివర్స్అయితే ఈ సారి పరిస్థితి ఏంటన్న ఆందోళన మన్యమంతా నెలకొంది. మరో వైపు జిల్లా అధికార యంత్రాంగం అంతా కొత్త ముఖాలే ...

# అబూజ్‌మడ్‌లో తుపాకీల మోత

-మావోయిస్టులకు భద్రత బలగాల మధ్య కాల్పులు

-II మంది మావోయిస్టులు మృతి

-కోహ్కమెటా పోలీసు స్టేషన్ పరిధిలో ఘటన

# టార్చర్ తట్టుకోలేకనే...!

- ఉన్నతాధికారులు, కిందిస్థాయి సిబ్బంది వేదింపులు
- మనోవేదనకు గురై ఎస్సై ఆత్మహత్యాయత్నం
- భార్య, పిల్లలపై ప్రేమతో కొన ఊపిరితో ఆస్పత్రిలో
- రక్షక భటులు కారు వారు.. భక్షించే భటులు
- పై స్థాయి అధికారుల టార్చర్ భరించలేక మనోవేదనలో కిందిస్థాయి అధికారులు
- పురుగుల మందుతాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన అశ్వారావుపేట ఎస్సై
- బంధువులకు ఆఖరి మెసేజ్‌లో బయటపడ్డ వాస్తవాలు.!!
- నలుగురు కానిస్టేబుళ్లను ఏఆర్‌కు ఎటాచ్ చేసినట్లు సమాచారం.?

2 లో..




# టార్చర్ తట్టుకోలేకనే...!!

**కొత్తగూడెం, జులై 2 – ప్రభాతవార్త:**

'కనిపించే మూడు సింహాలు చట్టానికి... న్యాయానికి... ధర్మానికి ప్రతీకలు అయితే కనిపించని నాలుగో సింహమేరా పోలీస్... పోలీస్... పోలీస్..." అంటూ చాలా సినిమాల్లో మనకు వినిపించే ఫేమస్ డైలాగ్ అది... ఎందుకంటే పోలీసులకు ఉన్నంత పవర్, సమాజంలో వారికి ఉన్నంత గౌరవం ఎవరికీ ఉండదనే చెప్పాలి. నిత్యం ప్రజలు, శాంతిభద్రతల సంరక్షణలో నిమగ్నమయ్యేది పోలీసులు ఒక్కరే. ఎక్కడ ఎలాంటి అల్లర్లు, గొడవలు జరిగినా, ఎవరికి న్యాయం జరగకపోయినా, భర్త వేదింపులు తట్టుకోలేక... భూ తగాదాలు, పిల్లలు చూడటం లేదని తల్లిదండ్రులు, తమకు న్యాయం చేయాలంటూ కొందరు... ఇలా అన్ని ఇన్నీ కావు ఎన్నో రకాల సమస్యలతో పోలీస్ స్టేషన్ గుమ్మం తొక్కే వారికి న్యాయం చేయడానికి ఖాకీలు ఎల్లప్పుడు సిద్దంగా ఉంటారు... అలాంటిది ఖాకీలకు ఏదైనా సమస్య వస్తే ఎవరికి చెప్పుకోవాలి.. తనకు వచ్చిన సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియక... ఉన్నతస్థాయి అధికారి తో పాటు ఆయన అండదండలతో తన కింది స్థాయి సిబ్బంది కూడా కులదూషణ చేయడం, సూటిపూటి మాటలతో చిత్రహింసలకు గురి చేయడం, విధినిర్వహణలో సైతం తనపట్ల చులకన భావంతో ఉండటంతో వెరసీ తీవ్ర మనోవేదనకు గురైన సబ్ ఇన్స్పెక్టర్ పురుగుల మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. తీరా పురుగుల మందు తాగిన తర్వాత తన భార్య, పిల్లలు గుర్తుకు రావడంతో వారి కోసమైనా బతకాలనే ఆశతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు..

అశ్వారావుపేట ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ తన పై అధికారి సీఐ రెడ్డి, తన కిందిస్థాయి కానిస్టేబుళ్లు నలుగురు తనను చిత్రహింసలకు గురి చేస్తున్నారని, ఇబ్బందులు కలిగిస్తున్నారని, వారి వల్లనే తాను పురుగుల మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడుతున్నట్లు తన ఫోన్ నుంచి బందువులకు ఆఖరి మెసేజ్ చేశాడు. ఆ విషయం బయటికి రావడంతో వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి.

**– బందువులకు ఆఖరి మెసేజ్‌లో బయటపడ్డ వాస్తవాలు**

ఉన్నతాధికారుల వేదింపులు, సహచర సిబ్బంది అవమానాలు తాళలేక ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాను. నా భార్య, బిడ్డలు గుర్తుకు రావడంతో బతకాలనే ఆశ కలుగుతోంది. నన్ను ఎలాగైనా బతికించండి... తన ఆత్మహత్యాయత్నానికి కారణం పై అధికారి, కిందిస్థాయి సిబ్బంది కారణం. ఈ విషయాలన్ని తన ఫోన్‌లోనిక్షిప్తం చేసుకున్నాడు. అయితే ఇప్పుడు ఆ ఫోన్ అధికారుల స్వాధీనంలో ఉన్నట్లు తెలుస్తోంది. స్టేషన్ సీఐతో సహా నలుగురు కానిస్టేబుళ్ల తనను అవమానాలకు గురి చేశారని, నన్నొక అవినీతి పరుడిగా చిత్రీకరించి ముద్ర వేశారని, లేనిపోని కారణాలతో తనపై తప్పుడు సాక్షాలు సృష్టించి తనను సమాజంలో అవమానాలు, నిందల పాలు చేస్తున్నారు. ఉన్నతాధికారుల ముందు తనను దోషిగా చూపిస్తున్నారనంటూ బాధ వెళ్లగక్కాడు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా డీఎస్పీ దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదు. అవమానవాలు, వేదింపులు భరించలేక ఆత్మహత్యాయత్నం చేసుకుంటున్నానని తమకు మెసేజ్ ద్వారా చెప్పాడని బందువులు ఆరోపిస్తున్నారు. హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో ఎస్సై శ్రీనివాస్ చికిత్స పొందుతున్నాడు. ఆత్మహత్యకు పాల్పడక ముందే తన రివాల్వర్‌ను పోలీస్ స్టేషన్‌లో అందజేసినట్లు తెలుసోనతంది. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీరాముల శ్రీనివాస్ 2014లో ఎస్సైగా నియామకం అయ్యారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక్కపేట ఆయన స్వస్థలం.

**– ఉన్నతాధికారుల వేదింపులు తాళలేకనే...**

పోలీస్ శాఖలో ఉన్నతాధికారుల వేదింపులు తాళలేక కొందరు ఎస్సైలు బదిలీలను కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. అది కూడా పోలీస్ స్టేషన్లకు బదిలీలు కాకుండా ఎస్‌బీ, కంట్రోల్ రూమ్, ట్రాఫిక్, ఏఆర్ ఇలా పలు చోట్ల పనిచేయడానికి వారు ఇష్టపడుతున్నారు. తమ ఉన్నతస్థాయి అధికారుల వేదింపులు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని, జిల్లా బాస్ ఆ దిశగా విచారణ చేయించి కిందిస్థాయి అధికారులకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. ఎవరైనా అన్యాయం జరిగిందని వస్తే న్యాయం చేసే స్థానంలో ఉన్న తామే తమకు అన్యాయం జరిగిందని ఎవరిని వేడుకోవాలని, అయినా తమ శాఖలో ఉన్న అధికారుల తీరుపై డివిజన్ స్థాయి, సర్కిల్ స్థాయిలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే అసలు పట్టించుకుంటారా అనే సందేహాలు కూడా వ్యక్తం చేస్తున్నారు. చాలామంది తమ విధినిర్వహణలో పై అధికారుల టార్చర్ భరించలేక, వారి సూటిపోటి మాటలకు తట్టుకోలేక కన్నీళ్లు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి శ్రీరాముల శ్రీనివాస్ లా మరో ఎస్సై ఆత్మహత్యా యత్నానికి పాల్పడకుండా ఉండాలంటే ఉన్నతస్థాయి అధికారుల వేదింపులు మానుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, బాధిత కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు. అయితే ఎస్సై ఆత్మహత్యా యత్నానికి కారకులైన వారిలో ఉన్న నలుగురు కానిస్టేబుళ్లను ఏఆర్‌కు ఎటాచ్‌చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.అయితే కొందరు డివిజన్ స్థాయి పోలీస్ అధికారులు అక్రమ దందాలకు పాల్పడుతున్నారని, అక్రమ వసూళ్లు చేస్తూ తమ కింది స్థాయి సిబ్బంది వసూలు చేసిన మామూళ్లలో తన వాటా ఇవ్వకపోతే మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే పోలీస్ స్టేషన్లలో ఈ పిటి కేసులను కూడా డివిజన్ స్థాయి అధికారి పర్యవేక్షించడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో కొంతమంది డివిజన్ పోలీసు అధికారుల వల్ల లా అండ్ అర్డర్ బ్రష్టుపట్టి పోతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

**– ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని కులసంఘాల డిమాండ్**

ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యా యత్నానికి కారకులైన సీఐ, కానిస్టేబుళ్లపై ఉన్నతస్థాయి విచారణ జరిపించి ఎస్సైకి న్యాయం చేయాలని కుల, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. కుల దూషణ చేయడం, వేదింపులకు గురి చేయడం సరికాదని, అలాంటి అధికారులను గుర్తించి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీని కలిసి వినతి పత్రాలు కూడా అందించారు. దళిత పోలీస్ అధికారుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించే వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు కోరుతున్నారు. దళిత అధికారులకు పోస్టింగ్‌లు ఇవ్వరని, ఇచ్చిన చోట ఇలాంటి అవమానాలే జరుగుతున్నాయని, పోలీస్ అధికారులు దళిత అధికారుల పట్ల ఈ వివక్షతను విడనాడాలని వారు కోరుకుంటున్నారు.

## భట్టి ఇలాఖాలో రైతు ప్రభాకర్ ఆత్మహత్య

**(మొదటి పేజీ తరువాయి..)**

రోజుల నుంచి పొక్లెన్లు, జెసిపిల ద్వారా మట్టి మొత్తాన్ని తరలించడం జరిగిందన్నారు. బొజడ్ల ప్రభాకర్‌కు సంబంధించిన భూమిలో లోతుగా కాలువ తీసి పెద్ద కట్ట పోయడం జరిగిందన్నారు. గ్రామంలో కొందరు నాయకులు చెరువు సొసైటీ సభ్యులు కావాలనే కక్షపూరితంగా నా భూమిని కాజేస్తున్నారని తెలిపారు. ఈ సమస్యపై రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఎన్నిసార్లు మొరాయించిన గానీ కనీసం పట్టించుకోలేదని స్థానికంగా అధికారపార్టీకి చెందిన కొందరు నాయకులు చెరువు సొసైటీ సభ్యులు ఆరాచకాలుపెట్రెగిపోయి నా భూమి మొత్తాన్ని చెరవులో కలుపుకుంటుంటే చేసేదేమి లేక పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకొని మృతిచెందడం జరిగిందని వారు అన్నారు. ప్రభాకర్ రావు మృతదేహన్ని మంగళవార మధ్యాహ్నం స్వగ్రామమైన ప్రొద్దుటూరు తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామంలో ప్రభాకర్ మృతితో విషాదచాయలు అలుముకున్నాయి. మృతుడు ప్రభాకర్‌రావుకు భార్య అనురాధ, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు.

**– భార్య ఫిర్యాదుతో పదిమందిపై కేసు నమోదు –**

ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన బోజడ్ల ప్రభాకర్‌రావు మృతికి కారకులైన పదిమందిపై కేసు నమోదు చేయటం జరిగిందని ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ తెలిపారు. ప్రభాకర్‌రావు భార్య అనురాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కూరపాటి కిషోర్, పెంట్యాల రామారావు, గుర్రం నాగమల్లేశ్వరరావు, మొగిలి ముత్తయ్య, షేక్ సిద్దయ్య,వేల్పుల నరసింహారావు, షేక్ సైదులు, మొగిలి మాధవరావులపై కేసు నమోదు చేశామన్నారు.

## సీతారామ ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తిచేయాలి : పొంగులేటి

**ఖమ్మం రూరల్, జులై 2, ప్రభాతవార్త:**

సీతారామ ప్రాజెక్టు పనులు వచ్చే ఒకటిన్నర సంవత్సర కాలంలో పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్దితో పనిచేస్తుందని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి తిరుమలాయపాలెం మండలం తిప్పిరెడ్డిగూడెం, దమ్మాయిగూడెం,బీరోలు, కూసుమంచి మండలం పోచారం, నర్సింహులగూడెం గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సీతారామ ప్రాజెక్టు లింక్ కెనాల్, టన్నెల్ నిర్మాణ పనులను తనిఖీలు చేశారు. పూర్తయిన పనులు, ఇంకనూ చేయాల్సిన పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు పనులు యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయుటకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఖమ్మంజిల్లాలో ఆనాడు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజీవ్‌సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను రూ.2500కోట్ల అంచనాలతో సుమారు 2.75లక్షల ఎకరాలుసాగులోకి తేవాలని చేపట్టినట్లు తెలిపారు. ఆ ప్రభుత్వం పనులు చేపట్టి, 50శాతం డబ్బులు ఖర్చు పెట్టగా తదుపరి ప్రభుత్వం మారి వచ్చిన గత ప్రభుత్వం రీ డిజైన్ పేరుతో ఆ ప్రాజెక్టుకు సీతారామ ప్రాజెక్టుగా నామకరణం చేసి,18వేలకోట్లకు అంచానాలు పెంచి 8వేల కోట్లు ఖర్చు పెట్టినను ఒక్కఎకరానికి నీరందించలేదన్నారు. ప్రభుత్వం రాగానే ప్రాజెక్టు పనులపై ప్రత్యేక శ్రద్ద పెట్టినట్లు, మొదటి లిఫ్ట్ వెట్‌రన్ చేపట్టినట్లు, రెండో లిఫ్ట్ వెట్‌రన్ అతి త్వరలో చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. సీతారామ ప్రాజెక్టు నుండి ఎన్ఎస్పీ కెనాల్ వరకు ఏన్కూరు దగ్గర రూ.100కోట్ల అంచనాలతో లింక్ కెనాల్ చేపట్టి 1.52లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, అనేక మైనర్ సాగునీటి వనరుల స్థిరీకరణ చేపడుతున్నట్లు తెలిపారు. సీతారామ ప్రాజెక్టుకు నీటి నిల్వకై జలాశయం లేనందున వ్యవసాయానికి పనికిరాని భూమిని గుర్తించి 10-12 టిఎంసీ నీటి నిల్వకు ప్రణాళిక చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ దిశగా అధికారులు పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. మున్నేరు నుండి ప్రతి సంవత్సరం 38-40 టిఎంసీల నీరు వృదాగా ప్రకాశం బ్యారేజి ద్వారా సముద్రంలో కలుస్తున్నట్లు దీనికై 9.6 కి.మీ కెనాల్ తవ్విగ్రావీటి ద్వారా 35 టిఎంసీలనీరు పాలేరుకు వచ్చే అవకాశం ఉన్నట్లు నిర్దారణ అయిందని ఆర్దికంగా ఎంత మేర అవుతుందో ప్రణాళిక చేసి చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి అన్నారు. యుద్దప్రాతిపదికన పనులు జరుగుతున్నట్లు ఇంకా కొన్ని చోట్ల భూసేకరణ జరగాల్సి ఉంటుందని రైతులు సహకరించాలని ఆయన అన్నారు. ఈ సీజన్‌లో ఎన్ఆర్ఎస్పీ ద్వారా చివరి ఎకరాకు నీరు ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ డి.మదుసూదన్ నాయక్, ఇరిగ్రేషన్ సిఇ విద్యాసాగర్, ఇరిగేషన్ ఇంజనీర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపేందర్ టింబర్ ట్రేడర్స్‌ను ప్రారంభించిన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు

**కార్పొరేషన్, జులై 1, ప్రభాతవార్త:**

ఖమ్మం పట్టణంలో పటేల్ టింబర్ రోడ్డు మిర్చి మార్కెట్ రోడ్డు యందు నూతన ఉపేందర్ టింబర్ ట్రేడర్స్‌ను ఛాంబర్ ఆఫ్ కామర్స్ అద్యక్షులు చిన్ని కృష్ణారావు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వచ్చిన కస్టమర్ శ్రేయోలాభిషులకు నాణ్యమైనవి అందించి వారి మన్నలను పొంది దినం దినం అభివృద్ది చెందుతూ ఆర్దికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టింబర్ ప్రొప్రైటర్ పల్లి ఉపేంద్రకు ఆర్ధిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దండల్ రఘు, ఎస్సీ సెల్ ఖమ్మం పట్టణ అద్యక్షులు తొంగర భాస్కర్, కుమ్మరి వెంకటేశ్వర్లు, నడ్గం బ్రమ్మం, తెల్దార్‌పల్లి శ్రీనివాస్, వెంకటచారి, యర్ర నర్సింహారావు, కాలింగి దేవదానం, కుమర్రి గోపి, ఆకుల నర్సింహారావు, సుధాకర్‌రెడ్డి, అగ్రహారం రాము, కార్పెంటర్ సీతరాములు,ఎస్సీ అంబేద్కర్ సంఘం నాయకులు జాకోబు, చిరంజీవి, వడ్డి వెంకట్ నారాయణ, రాము, మస్తాన్, పారుపూర్ణచారి, ఎమ్మెల్యే పార్టీ కోయిల శ్రీను, మహబూబాబాద్ కాంగ్రెస్ లీడర్ సూర్యనారాయణ, ఆశోక్, కోటి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ రోడ్లను పరిశీలించిన మేయర్

**కార్పొరేషన్, జులై 1, ప్రభాతవార్త:**

ఖమ్మంనగరంలో ఉత్పత్తి అయిన చెత్తను దానవాయిగూడెం డంపింగ్ యార్డ్ తరలిస్తున్న క్రమంలో గత నాలుగు రోజుల నుండి కురిసిన వర్షానికి డంపింగ్ యార్డ్‌లోని రోడ్లు పాడైనందున మల్లెమడుగు డబల్‌బెడ్‌రూమ్ రోడ్డు కూడా బురదమయం అయ్యింది. డబుల్‌బెడ్‌రూమ్ ప్రజలు ఇబ్బందుల కారణంగా ఈ రోజు ఖమ్మంనగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ డంపింగ్‌యార్డుని సందర్శించి డబుల్‌బెడ్‌రూమ్ నివాసులతో మాట్లాడి త్వరలోనే రాకపోకలకు అంతరాయం లేకుండా రోడ్డు అంచనా వేయించి అందుబాటులోకి తెస్తానన్నారు. డంపింగ్ యార్డ్‌లోని బయో మైనింగ్‌ని సందర్శించి అక్కడున్నటవంటి చెత్తను శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కాళీ ప్రదేశాలలో మొక్కలునాటే కార్యక్రమం చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సహాయ కమీషనర్ సంపత్‌కుమార్, ఈఈ కృష్ణలాల్, డిఈ మాధవి, ఏఈ నవ్యజ్యోతి, ఎన్రోల్మెంట్ ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు జరపాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**కార్పొరేషన్, జులై 2, ప్రభాతవార్త:**

రెవిన్యూ ఆఫీసుల చుట్టూ తిరగుతూ ఆత్మహత్య చేసుకున్న చింతకాని మండలం పొద్దుటూరు గ్రామ రైతు బోజెడ్ల ప్రభాకర్ ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు జరపాలని సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం ప్రభుత్వ వైద్యశాలలో ప్రభాకర్ మృతదేహన్ని సిపియం, తెలంగాణ రైతు సంఘం నాయకత్వం నున్నా నాగేశ్వరరావు,బొంతు రాంబాబు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సిపియం మండల కార్యదర్శి మడుపల్లి గోపాల్‌రావు, మాజీ కార్యదర్శి వత్సవాయి జానకిరాములు తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు, బొంతు రాంబాబులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్‌కు వచ్చి ఆత్మహ త్యకు పాల్పడ్డ రైతు కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రెవిన్యూ అధికారులు సకాలంలో స్పందించి ఉంటే రైతు ఆత్మహత్య జరిగే అవకాశం ఉండదని అన్నారు.

## ఆయిల్ ఫామ్ పండ్ల తోటల్ని ప్రోత్సహించండి

**రఘునాథపాలెం, జులై 2, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాం తాల్లోని స న్న చిన్నకారు రైతులు ఆయిల్ ఫామ్, పండ్ల తోటలు, కూరగాయల సా గును ప్రో త్సహించాలని రఘునాథపాలెం, అర్బన్ మం డలాల ఉ ద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి కురసం మీనాక్షి తెలిపారు. ఈ మేరకు మంగళవారం పత్రికలకు విడుదల చేసిన వివరాలు ఇలా ఉన్నాయి.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ శాఖ ద్వారా 100శాతం ఐదు ఎకరాలలోపు భూములు ఉన్న ఎస్సీ,ఎస్టీ రైతులకు 90శాతం రాయితీపై బిందు సైద్యం పరికరాలు అందజేయబడతాయని పేర్కొన్నారు. ఇతర రైతులకు 80శాతం రాయితీపై పరికరాలతో పాటు జిఎస్టీ అదనంగా చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.తుంపర సేద్యం పరికరాలు 75శాతం రాయితీపై పొందవచ్చని ఆసక్తి గల రైతుల మీ సేవ కేంద్రాల్లో ఆధార్‌లింకుతో ఫోన్ నెంబర్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలి కోరారు.

# వన మహోత్సవ కార్యక్రమానికి తరలి రండి

**నేడు సత్తుపల్లికి ముగ్గురు మంత్రులు రాక**

**విలేకరులతో ఎమ్మెల్యే డా. రాఘమయి**


సత్తుపల్లి,జూలై 2, ప్రభాతవార్త: మొక్కలు పెంచండి పర్యావరణాన్ని రక్షించండి అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం మరియు ఆశా స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఉదయం నిర్వహించనున్న వన మహోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌లు పిలుపునిచ్చారు. సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రప్రథమంగా ప్రారంభిస్తున్నామని తొలిసారిగా ఈ మొక్కలు నాటే కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, దేవాదయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, జౌలిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రముఖ గాయకులు, ప్రజా ప్రకృతి కవి జయరాజులు హాజరవుతున్నారని వారు అన్నారు. సత్తుపల్లి ప్రాంతంలో బొగ్గు గనులు ఉండటం మూలంగా పర్యావరణ పరిరక్షణకు కొంత ఇబ్బంది కలుగుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని వారు ప్రజలను కోరారు. డిగ్రీ కళాశాలలో బుధవారం నాటే మొక్కలను సింగరేణి మరియు విద్యార్థిణీ, విద్యార్థులు, ప్రజల సహకారంతో మొక్కలు నాటుదామని వారు పిలుపునిచ్చారు. ఎన్ని మొక్కలున నాటామన్నది కాదు... ఎన్ని మొక్కలు పెంచామన్నదే ముఖ్యమతి దీనిని ప్రతి ఒక్కరు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని డా. రాఘమయి దయాంనద్‌లు కోరారు సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 2 లక్షల 40 వేల మొక్కలు నాటాలని నిర్ణయిచుకున్నామని, తద్వారా ప్రజలకు సంపూర్ణమైన ఆక్సీజన్‌ను అందించినవారిమవుతామని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కౌన్సిలర్‌లు కంటె నాగలక్ష్మీ, మందపాటి పద్మావతి జ్యోతి, దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, గాదె చెన్నారావు, దొడ్డా శ్రీనివాసరావు, ఇమ్మడి ప్రసాద్, మందపాటి ముత్తారెడ్డి, పింగలి శామ్యూల్, కమల్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# నడిరోడ్డుపై దారుణం...- జాలిచూపిస్తే... అంతా దోచుకెళ్లారు

## - రాత్రి సమయంలో ఒంటరిగా ప్రయాణించాలంటే జంకుతున్న జనం
## - లిఫ్టు అడిగి మరీ దోపిడీ చేసిన దుండగులు
## - కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న వాహనదారులు

లక్ష్మీదేవిపల్లి, జూలై 2 - ప్రభాతవార్త: "రాత్రి సమయలో అతి కూడా పది గంటలు దాటిన తర్వాత రోడ్డుపై ఒంటరిగా ఉన్న వ్యక్తిని చూసి అయ్యో పాపం... ఏదో అత్యవసరం అయి ఉంటుందేమో... లేదా ఎటైనా వెళ్లాలేమో... ఈ సమయంలో ఏ వెహికిల్ కూడా రావడం లేదే... అందులోనూ చిమ్మచీకటి... చుట్టు అటవీ ప్రాంతం ఉంది... అని అనుకున్నాడో ఏమో కానీ తనను లిఫ్టు అడిగిన వెంటనే సడన్‌గా తన కారు ఆపాడు... ఎక్కడికి వెళ్లాలి అని అడిగే లోపే... వెనక నుంచి నలుగురు చుట్టుముట్టి కళ్లల్లో కారం కొట్టారు..." ఈ ఘటన విన్న వారంతా ఇదంతా సినిమా స్టైల్‌లో ఉందే... సినిమాలో జరిగినట్లు అచ్చం రియల్‌గా చేసి చూపించారే... అంటూ షాక్ అవుతున్నారు. ఈ సంఘటన విన్న వారంతా రాత్రి సమయంలో ఎవరైనా లిఫ్ట్ అడిగితే బండి ఆపొద్దు బాబోయ్... ఇలాంటివి మనకు కూడా జరుగుతాయంటూ భయాందోళన చెందుతు న్నారు... ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి...



టేకులపల్లికి చెందిన ఓ వ్యక్తి సోమవారం రాత్రి పది గంటలు దాటిన తర్వాత తన కారులో టేకులపల్లి నుంచి కొత్తగూడెం వైపు ఒంటరిగా వస్తున్నారు. అనిశెట్టిపల్లి లోతువాగు మధ్యలో ఉన్న అటవీ ప్రాంతంలో నడిరోడ్డుపై ఓ వ్యక్తి లిఫ్ట్ అడిగాడు. కారు ఆపిన వెంటనే నలుగురు వ్యక్తులు కలిసి కళ్లల్లో కారం కొట్టి రూ.15 వేలు నగదుతో పాటు ఒక ఫోన్, కారు తాళాలు దొంగలించుకుపోయినట్లు తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న పోలీస్ ఉన్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

కాళేశ్వరం (మహాదేవపూర్), జూలై 2, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండల కేంద్రంలో పర్యటనలో భాగంగా సామాజిక ఆరోగ్యకేంద్రానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను డిసీసీ ఉపాధ్యక్షులు అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య కలిసి వర్షకాలంలో సీజన్ వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది కాబట్టి డాక్టర్ల కొరతలేకుండా చూడాలని ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని, హాస్పిటల్ లో కరెంట్ పోయినపుడు డయాలసిస్ పేషెంట్లు తీవ్ర ఇబ్బందిపడుతున్నారని జనరేటర్ ఏర్పాటు చేయించాలని దుర్గయ్య కలెక్టర్ ను కోరారు.

## ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్

భూపాలపల్లి రూరల్, జూలై 2, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ మాట్లాడుతూ...జూలై 4వ తేదిన కేజీటు పీజీ విద్యాసంస్థల బందు నిర్వహిస్తున్నట్లు దీని విజయవంతం చేయాలని కోరారు. నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని పిఎస్‌డి అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనుకకు తీసుకోవాలని పలు యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల నేతలపై అక్రమ కేసులు, అణచివేత చర్యలను ఆపేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నేరాలు-దారుణాలు

## ప్రజల పట్ల సేవ అంకిత భావంతో పనిచేయాలి

**అధికారులతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే జారె**



అశ్వారావుపేట రూరల్, జూలై 2 ప్రభాతవార్త: ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల పట్ల సేవ అంకిత భావంతో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందాలని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండలంలోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రభుత్వ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో మౌలిక వసతుల కల్పనలో ఏ విధమైన సమస్యలు ఉండకూడదని సూచిస్తూ ఏమైనా ఇబ్బందులు ఉంటే తనకు తెలియజేయాలని కోరారు. ముఖ్యంగా త్రాగునీరు సమస్య, పోడు భూముల సమస్య పరిష్కారం, పాఠశాలల అభివృద్ధి విద్యా వసతులు, ధరణి పోర్టల్‌లో ప్రస్తుత భూ సమస్యల పరిష్కారం, ఆయిల్‌ఫామ్ తోటల వలన విద్యుత్ అంతరాయానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిసి రోడ్లు మరియు బిటి రోడ్లు వంతెనలు, బ్రిడ్జీలు నిర్మాణ పనుల పురోగతి, పంచాయతీల అభివృద్ధి, పారిశుద్ధ్యం, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎంపిటిసిలు, పలు శాఖల అదికారులు పాల్గొన్నారు.

## పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

కారేపలి, జూలై 2, ప్రభాతవార్త : కారేపల్లి మండలం గుంపెళ్ళగూడెంలో మంగళవారం ఆర్ధిక ఇబ్బందులతో పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... గుంపెళ్ళగూడెంకు చెందిన బానోత్ హర్జ్యి (54) కుటుంబం ఆర్ధికంగా ఇబ్బందులు పడుతుంది. ఇటీవల హర్జ్యి భార్య అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చేర్చగా చికిత్సకు ఖర్చు ఎక్కువ అయ్యింది. దీంతో ఆర్ధికంగా, మానసికంగా కృంగిపోయాడు. ఈ క్రమంలో సోమవారం చేను వద్దకు వెళ్ళిన బానోత్ హర్జ్యి పురుగుమందు తాగి పడిపోయాడు. చట్టుపక్కల రైతులు అతనిని చూచి కుటుంబ సభ్యులకు కబురు చేయగా వారు వచ్చి అతనిని ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. చికిత్స చేయిస్తుండగా పరిస్ధితి విషమించి మంగళవారం మృతి చెందాడు. మృతుని కుమారుడు బానోత్ కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై ఎన్ రాజారాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## మంత్రి శ్రీధర్ బాబు చొరవతో తీరిన నీటి అవస్థలు



మల్హార్‌రావు, జూలై 2, ప్రభాతవార్త

మండలంలోని రుద్రారం గ్రామ పంచాయతీ పరిధిలో గల బుడగ జంగాల కాలనీలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతో నూతనంగా బోరు మోటర్ ఏర్పాటు చేస్తున్నట్లు మండల వైస్ ఎంపీపీ బడిదల స్వరూప రాజయ్య తెలిపారు. కొన్ని రోజులుగా నీటి సమస్యతో సతమతమవుతున్న కాలనీ వాసులకు నీటి కష్ట్రాలు తీరని ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బడితల రాజయ్య, బుచ్చయ్యా, చంద్రగిరి సంపత్, తిరుపతి, వేముల చంద్రమోహన్, దుద్దిల్ల సత్యం, బొంతల రమేష్, కొమ్మెరా రమేష్, తదితరులు పాల్గొన్నారు.




## పది ఎకరాల్లోపు ఉన్న రైతులకు రైతు భరోసా ఇవ్వాలి

**-దుమ్ముగూడెం పీఏసీఎస్ మహాజన సభలో రైతుల విజ్ఞప్తి**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



పది ఎకరాలలోపు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా పథకాన్ని వర్తింపజేయాలని పలువురు రైతులు దుమ్ముగూడెం పీఏసీఎస్ కార్యాలయం వద్ద మంగళవారం జరిగిన మహాసభలో అధికారులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకంపై రైతుల వద్ద తగు సూచనలు, సలహాలను తీసుకునేందుకు దుమ్ముగూడెం పీఏసీఎస్ అధ్యక్షుడు కిలిమి ఎల్లారెడ్డి అధ్యక్షతన ప్రత్యేక మహాజన సభ దుమ్ముగూడెం సొసైటీ కార్యాలయ ఆవరణలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు రైతులు మహాజన సభలో మాట్లాడుతూ ... తమ అభిప్రాయాలను మహాజన సభ దృష్టికి తీసుకుని వెళ్ళారు. రైతు భరోసాతో కౌలు రైతులకు నష్టం జరుగుతుందని కొంతమంది సమావేశం దృష్టికి తీసుకుని వెళ్ళారు. రైతులు అందించిన సలహాలు, సూచనలను ప్రభుత్వానికి నివేదిక ద్వారా పంపుతామని ఏడీఏ సుధాకర్‌రావు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్‌లు యలమంచి శ్రీనివాసరావు, బొల్లి సూర్యచంద్రరావు, ఆకుల లక్ష్మీపతిరావు, కాలువ పూర్ణయ్య, పిచోడి వెంకటేష్, పాయం చలపతి, బొల్లి చినవెంకటరావు, భద్రమ్మ, ఉబ్బా భద్రయ్య, అన్నెం శ్రీనివాసరెడ్డి, మానిటరింగ్ అధికారి పీ.సుజాత, సంఘు కార్యదర్శి టీ.హిమబిందు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మ దేవస్థానానికి వెండి వడ్డానం అందజేత

**-అమ్మవారికి ప్రత్యేక పూజలు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుమ్ముగూడెం గ్రామవాస్తవ్యుడు తాళ్ళపూడి నాగేశ్వరరావు కుమార్తె, అల్లుడు అయిన గోళ్ళ శ్రీకాంత్, గీత దంపతులు వారి కుటుంబసభ్యులు అమ్మవారికి మొక్కుబడిగా సుమారు రూ.23వేల విలువ చేసే వెండి వడ్డానాన్ని ఆలయానికి అందించారు. అలాగే అమ్మవారికి నూతన పట్టువస్త్రాలతో అలంకరణ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదానికి రూ.2,232లను దేవస్థానానికి అందించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చుక్క గణేష్‌రెడ్డి, పలువురు కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయండి

**-సమావేశానికి హాజరవుతున్న రేగా కాంతారావు, తాత మధు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం బుధవారం నడికుడి మహంకాళి అమ్మవారి ఆలయ సమీపంలో ఉన్న ఈవీఆర్ ఫంక్షన్‌హాల్ నందు నిర్వహిస్తున్నట్లు సమావేశానికి విజయవంతం చేయాలని ఆ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం లక్ష్మీనగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. ఈ సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని, ఈ సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనమండలి సభ్యుడు తాత మధు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెం, వెంకటాపురం, వాజేడు మండలాలకు చెందిన పార్టీ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమావేశానికి హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎం.డీ.జానిపాషా, కొత్తూరు సీతారామారావు, నోముల రామిరెడ్డి, దామెర్ల శ్రీనివాసరావు, జెట్టి రామకృష్ణ, కుమ్మరికుంట్ల సూర్య, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆదమరిస్తే అంతేసంగతులు

**-ప్రధాన రహదారిపై భారీ గుంటతో**

**అవస్థలు పడుతున్న ప్రయాణికులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలం భద్రాచలం – చర్ల ప్రధాన రహదారిపై ములకపాడు క్రాస్‌రోడ్డు వద్ద భారీ గుంట ఏర్పడడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదమరిస్తే గోతిలో పడి ప్రాణాలు సైతం పోయే పరిస్థితి ఏర్పడింది. ములకపాడు క్రాస్ రోడ్డు వద్ద ఆర్ అండ్ బీ ప్రధాన రహదారిపై చిన్నపాటి వర్షానికే భారీగా నీరు నిల్వ ఉండడంతో గుంత ఏర్పడింది. వర్షపునీరుతో గుంతలో నీరు నిండి వాహనదారులకు నీటితో నిండిన గుంట కనపడక ద్విచక్రవాహనదారులు కింద పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. నిత్యం వందలాది వాహనాలు ద్విచక్రవాహన దారులు ప్రధాన రహదారిపై వెళ్తే రోడ్డు ప్రమాదానికి గురవుతున్నారు. భద్రాచలం నుంచి పర్ణశాల వైపు వచ్చే యాత్రికులు సైతం పలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారిపై నీటి నిల్వ చేరినా ఆర్ అండ్ బీ అధికారులు పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ప్రమాదాలు చోటుచేసుకోకుండా రోడ్డుపై పడిన గొయ్యికు మరమ్మత్తులు చేపట్టాలని, నీరు నిల్వ లేకుండా చూడాలని సంబందిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



## శ్రీసాయిమందిరానికి రూ.లక్ష విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్‌లో ఉన్న శ్రీషిరిడి సాయిబాబా వారి మందిరానికి మంగళవారం రూ.లక్ష విరాళం అందింది. ఎస్ఎల్ఎస్ పవర్ దుమ్ముగూడెం విద్యుత్ కర్మాగారంలో ఉద్యోగి అయిన కొణికి వెంకట మురళీమోహన్, పరమేశ్వరి దంపతులు రూ.1,01,116ల విరాళాన్ని ఆలయ అధ్యక్షుడు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, కోశాధికారి కుంచాల రమేష్ అందజేశారు. భద్రాచలం శ్రీసాయిబాబా వారి మందిరంలో జరుగు నిత్య శాశ్వత అన్నదానానికి ఈ విరాళం ఉపయోగించాలని దాత కోరారు. అనంతరం దాతను శాలువాతో సత్కరించి బాబా వారి మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు విలువైన వస్తువులు వితరణ

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త ::*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి మంగళవారం సిద్ధిపేట చందలపర్రు వాస్తవ్యులు చిటుకుల రంగారెడ్డి, లక్ష్మీ దంపతులు ముత్యాలతో కూడిన శ్రీరామ పరివార్ లాకెట్ హారంను బహూకరించారు. ఈ హారం విలువ రూ.1,90,000లు ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా అమలాపురం కల్లకూరు వాస్తవ్యులు రూ.25వేల విలువ గల కూలర్, కూలింగ్ వాటర్ డిస్పెన్సరీను వితరణ చేశారు. మంగళవారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా వీటిని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు దేవస్థానం అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వాచనం అందజేశారు.

## పోలీసు ప్రసాద్ ఆర్థిక సహాయం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

ఆపదలో ఉన్న ఏఎంసీ కాలనీకు చెందిన సాయికిరణ్ (ట్రాలీ డ్రైవర్) అనే వ్యక్తి గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదం జరిగింది. వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని పోలీసు కానిస్టేబుల్ ప్రసాద్ వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.6వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



# దెండుకూరు పీహెచ్‌సీలో పెరుగుతున్న సాధారణ ప్రసవాలు

**రెండునెలల్లో 15సాధారణ ప్రసవాలు**

**సాధారణ ప్రసవాలపై గర్భిణీల ఆసక్తి**

*(మధిరరూరల్-ప్రభాతవార్త):*

నేను రానుబిడ్డో సర్కారు దవాఖానాకు అని ఓ సినీ రచయిత రాసిన పాటను మధిర మండల పరిధిలోని దెండుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు తిరగరాస్తున్నారు. నేను పోతా సర్కారు దవాఖానాకు అని ప్రజలు అంటున్నారు. ప్రజలు ప్రధానంగా ఎక్కువ డబ్బులు ఖర్చుచేసేది విద్యా, వైద్యంపైనే. రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండింటికి అధిక ప్రాధాన్యతనిచ్చింది. దీంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ దవాఖానాల్లో వైద్యం పొందే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. సమగ్ర రక్షణ వ్యవస్థతో సాధారణ ప్రసవాలు పెరుగుతున్నాయి. మాతా శిశుమరణాలు తగ్గాయి.

ఖమ్మంజిల్లా మధిర మండల పరిధిలోని దెండుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మే నుంచి జూన్ వరకు రెండు నెలల్లో రిజిస్ట్రర్ అయిన వారిలో 48మంది గర్భిణీలు ప్రభుత్వ దవాఖానాలను ఆశ్రయించగా వారిలో 15మంది సాధారణంగా ప్రసవించారని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్ తెలిపారు. గర్భం దాల్చిన మొదటి నెలలో సంబంధిత ప్రభుత్వ దవాఖానాల్లో రిజిస్ట్రర్ చేసుకుంటే బిడ్డ పుట్టే





వరకు వైద్య సిబ్బంది పూర్తిస్థాయి బాధ్యత తీసుకుంటారని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా క్రమం తప్పకుండా రక్తం, ఎత్తు, బరువు తదితర పరీక్షలు నిర్వహిస్తామన్నారు. రక్తం అవసరమైతే వైద్య సిబ్బందే అంబులెన్స్‌లో పై దవాఖానాలకు తీసుకువెళ్లి అందేలా చర్యలు తీసుకుంటారు. తల్లీ బిడ్డా ఆరోగ్యానికి అవసరమైన మందులను ఇస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రం నుంచి పౌష్టికాహారం అందించటం జరుగుతుందని పేర్కొన్నారు. ఆరునెలల నుంచి ప్రసవించే వరకు తమ పర్యవేక్షణ ఉంటుందని ఆయన తెలిపారు. అన్నిరకాల చర్యలతో మహిళలు సాధారణంగా ప్రసవిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పు చేయించుకున్న మహిళలకు ప్రభుత్వం బేబీ కిట్ అందజేస్తుందని తెలిపారు. అందులో చంటి పిల్లలకు అవసరమైన వివిధరకాల వస్తువులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇక్కడ పీహెచ్‌సీలో వందశాతం సాధారణ ప్రసవాలే జరుగుతున్నాయని, డాక్టర్లు, నర్సులు మంచిగా వైద్యం అందిస్తున్నారని గర్భిణీలు చెబుతున్నారు.

**గర్భిణీలకు వైద్యపరీక్షలు...**

సీజనల్ వ్యాధుల గురించి తెలుసుకొనేందుకు ఇంటింటికి జ్వర సర్వే, కొవిడ్ పరీక్షలు స్థానికంగా చేస్తున్నాం. ఆశవర్కర్లు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు. నెలసరి చెకప్ కోసం ఆశవర్కర్లు ప్రభుత్వ వాహనాల్లో గర్భిణీలను పెద్ద ఆసుపత్రికి తీసుకువెళ్లి పరీక్షల అనంతరం పైసా ఖర్చు లేకుండా ఇంటికి పంపిస్తున్నారు. ఒకసారి గర్భిణీ ప్రైవేట్ హాస్పిటల్‌కు వెళ్తే స్కానింగ్ టెస్టులు, మందులు ఇలా కనీసం రూ.5వేల నుంచి రూ.8వేల వరకు ఖర్చ అవుతుంది. అలాంటి వాటిని ప్రభుత్వమే భరిస్తుంది. గర్భం దాల్చినప్పటి నుంచే వారికి అన్నిరకాలుగా వైద్యసేవలు అందుతున్నాయని వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్ తెలిపారు.

## తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం సమావేశం

*కొత్తగూడెం, జూలై 2 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా ఫోరం సమావేశం ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీలో విధులు నిర్వహిసునతన్న జూనియర్ అసిస్టెంట్లు సీనియార్టీ లిస్టును కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్రేట్షన్ హైదరాబాద్ వారు విడుదల చేశారని, ఆ లిస్టులో ఉద్యోగులకు ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా వెంటనే తెలియజేయాలని జిల్లా అద్యక్షుడు అంకుషావలి అన్నారు. సదరు సినీయార్టీ లిస్టులో ఉన్నటువంటి అభనయంతరాలను వాటి వాళ్ల ఉద్యోగులకు నష్ట నివారణ చర్యలు తీసుకునేందుకు గాను ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్వీ సత్యనారాయణ, అవోక్ చౌహాన్, శేషు, కుసుమ రవి కుమార్, రాజశేఖర్, సుధీర్, పి.వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని నిరసిస్తూ 5నుంచి ఉద్యమబాట

*కొత్తగూడెం, జూలై 2 - ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని శేషగిరిభవన్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన విలేఖరుల సేమావేశంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నేతలు మాట్లాడుతూ.... సింగరేణి బొగ్గు బ్లాక్‌లను వేలంపాట నుంచి మినహాయించి సింగరేణి కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5వ తేదీ నుంచి సింగరేణి వ్యాప్తంగా, కలెక్టర్ ఆఫీసుల ఎదుట ధర్నా నిర్వహించి మెమోరాండం అందజేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, మిరానయల రంగయ్యలు మాట్లాడుతూ... బొగ్గు గనలు వేలం పాటను వ్యతిరేకిస్తూ 5వ తేదీ నుంచి ఉద్యమబాట పట్టనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సింగరేణి బంద్‌కు ఈ నెల 5వ తేదీన పిలుపునిచ్చారు. అదే విధంగా 6వ తేదీ నుంచి 12వ తేదీ వరకు కొత్తగూడెం ఏరియా, కార్పోరేట్ ఆధ్వర్యంలో హెడ్డాఫీస్ ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా 15వ తేదీన హైదరాబాద్‌లో జరిగే వేలం పాట వద్ద అన్ని కార్మిక సంఘాల నాయకులతో కలిసి ధర్నా నిర్వహించి ఐక్య కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. ఈ సమావేశంలో వంగా వెంకట్, గనిగల వీరస్వామి, వట్టికొండ మల్లికార్జున్‌రావు, రమణమూర్తి, జక్కుల గట్టయ్య, రాములు, కిష్టఫర్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను తొలగించిన పంచాయతీ సిబ్బంది 'వార్త' కథనానికి స్పందన



*బోనకల్, జులై 02, ప్రభాతవార్త*

ఎన్ఎస్‌పి కాల్వలో తీసిన చెత్తను అధికారులు నిర్లక్ష్యంగా వదిలేయడంతో దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్న వైనంపై వార్త జాతీయ తెలుగు దిన పత్రికలో మంగళవారం కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన పంచాయతీ అధికారులు చెత్తను తొలగించి స్థానికుల మన్ననలు పొందారు. ఇటీవల ఎన్ఎస్‌పి కాల్వలో ఎన్ఎస్‌పి అధికారులు చెత్తను తొలగించారు. కాగా చెత్తను డంపింగ్ యార్డుకు తరలించకుండా అక్కడే వదిలేయడంతో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెత్త దుర్గంధం వెదజల్లుతూ స్థానికులను ఇబ్బందులకు గురి చేసింది. అసలే వర్షాకాలం, రోగాల కాలం కావడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో మంగళవారం పంచాయతీ ప్రత్యేక అధికారి ఏ. పూర్ణచందర్, అధికారులు స్పందించి పంచాయతీ సిబ్బందితో మంగళవారం ట్రాక్టర్ ద్వారా చెత్తను డంపింగ్ యార్డుకు తరలించారు. స్థానికుల మొర ఆలకించి చెత్త తొలగించినందుకు అధికారులను అభినందించారు. ఆయన వెంట ఆర్ఐ లక్ష్మణ్ నాయక్ ఉన్నారు.

## రేంజి కార్యాలయం ఎదుట పోడుదారుల నిరసన

*చంద్రుగొండ, జూలై 2 - ప్రభాతవార్త:*

మండలంలోని మద్దుకూరు గ్రామానికి చెందిన పోడుదారులు మంగళవారం స్థానిక అటవీశాఖ రేంజ్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. రెండేళ్ల క్రితం తాము పోడు సాగు చేసుకుంటున్న భూమిని ప్లాంటేషన్ పేరుతో లాక్కొని మద్దుకూరు గ్రామంలోని పోడు పట్టాలు వచ్చిన వారికి అప్పగించారని ఆరోపించారు. కష్టపడి పోడుకొట్టుకొని సాగు చేసుకుంటున్న భూమిని తీసుకొని పోడు పట్టాదారులకు ఎలా పంచిపెట్టారని ప్రశ్నించారు. తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన కొనసాగుతుందని అన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## రెండు గ్రామాల్లో రైతుభరోసాపై మహాజన సభలు





*మధిరరూరల్, జూలై 2, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని సిద్ధినేనిగూడెం, ఖమ్మంపాడు సహకార సంఘాల పరిధిలో మంగళవారం రైతుభరోసా పథకంపై మహాజన సభలు నిర్వహించారు. పలువురు రైతులు మాట్లాడుతూ పదెకరాల వరకు రైతులకు రైతుభరోసా ఇవ్వాలని, అర్హులైన ప్రతి రైతుకు రైతుభరోసా కార్యక్రమం ద్వారా రైతుభరోసా నిధులు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి డీఎన్‌కే.శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు నిడమానూరి వంశీ, మువ్వా వెంకయ్యబాబు, వైస్‌ఎంపీపీ సామినేని సురేష్, సిద్ధినేనిగూడెం సొసైటీ చైర్మన్ కటికల సీతారామిరెడ్డి, వైస్‌చైర్మన్ తాటి సురేష్, రైతులు సూరంశెట్టి నాగభూషణం, చల్లా లింగారెడ్డి, కటికల కృష్ణారెడ్డి, డీలర్ అప్పారావు పాల్గొన్నారు.

## భర్త కర్మకాండలు చేస్తుంటే భార్యపై విచక్షణ రహితంగా దాడి

**పొలాల్లో భార్య కుటుంబాన్ని ఉరికిచ్చి కొట్టిన వైనం**





*మధిరరూరల్, జూలై 2, ప్రభాతవార్త:*

మధిర మండలం సిరిపురం గ్రామానికి చెందిన సుజాత అనే యువతికి బోనకల్ మండలం కలకోట గ్రామానికి చెందిన జార్జితో గత కొన్నేళ్ల క్రితం వివాహమైంది. వీరి కుటుంబంలో వివాదాల కారణంగా కొంచెం వెడబాటుగా ఉంటున్నారు. వీరికి ఒక పాప ఉంది. ఇటీవల తల్లాడ మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జార్జి దుర్మరణం చెందాడు. అయితే హిందూ సంప్రదాయం ప్రకారం భర్త కర్మకాండలను ఆమె స్వగ్రామమైన సిరిపురంలోని ఏటి వద్ద సోమవారం నిర్వహిస్తుండగా కలకోట గ్రామానికి చెందిన కొంతమంది యువకులు కర్మకాండలు చేసే వద్దకు వచ్చి సుజాత, ఆమె తల్లిదండ్రులను విచక్షణరహితంగా కొట్టారు. నా భర్త చనిపోయి నేను కర్మకాండలు నిర్వహించుకుంటే మాకు సంబంధం లేని వ్యక్తులు మా కుటుంబం, నాపై దాడి చేశారని బాధితులు మధిర రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో అధికారులు మాకు న్యాయం చేయాలని సుజాత కుటుంబసభ్యులు కోరుతున్నారు.

## ముమ్మరంగా ప్లాంటేషన్ల నిర్మాణం

*చంద్రుగొండ, జూలై 2 - ప్రభాతవార్త:*

డివిజన్ పరిధిలోని అటవీ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న భూముల్లో వివిధ రకాల మారుజాతి మొక్కలతో ప్లాంటేషన్ నిర్మాణం ముమ్మరంగా చేస్తున్నట్లు ఎఫ్‌డీవో కోటేశ్వరరావు తెలిపారు. చంద్రుగొండ రేంజ్ పరిధిలోని పోకలగూడెంబీట్‌లో చేపట్టిన ప్లాంటేషన్ పనులను మంగళవారం పరిశీలించారు. దివంగత రేంజర్ చలమల శ్రీనివాసరావు స్మృతి వనంను ఆయన సందర్శించారు. పోడు పేరుతో అడవులను నాశనం చేస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని, అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రేంజర్ ఎల్లయ్య, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# సీతారామ రీడిజైనింగ్‌తో నియోజకవర్గానికి తీవ్ర నష్టం



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** సీతారామ రీడిజైనింగ్‌తో ఇల్లెందు నియోజకవర్గానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఫలితంగా ఇల్లెందు నియోజకవర్గానికి ముఖ్యంగా ఇల్లెందు ప్రాంతానికి సీతారామ ప్రాజెక్టుతో చుక్కనీరు వచ్చే పరిస్థితి లేదని అఖిల పక్ష నేతలు అన్నారు. మంగళవారం అఖిల పక్షం ఆధ్వర్యంలో రోళ్లపాడు, సీతారామ పంపింగ్ హౌజ్‌ను వారు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు బానోత్ హరిప్రియ, గుమ్మడి నర్సయ్య, రైతు సంఘం నాయకులు ఏపూరి బ్రహ్మం, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ దిండిగాల రాజేందర్, సిపిఐ నాయకులు దేవరకొండ శంకర్, పీఏసీఎస్ అధ్యక్షుడు లక్కినేని సురేందర్, టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర వరప్రసాద్, ఇల్లెందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెకంటేశ్వర్‌రావు ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతై తెలంగాణ ప్రభుత్వంలో నాడు స్వయంగా సీఎం హోదాలో కేసీఆర్ రోళ్లపాడు వద్ద సీతారామ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని ఫలితంగా ఇల్లెందు నియోజవర్గం గోదావరి నీటితో సశ్యశామలమవుతుందని భావించినట్లు తెలిపారు. కానీ నాడు నేడు మంత్రిగా తుమ్మలనాగేశ్వర్‌రావు, ఎమ్మెల్యేగా కోరం కనకయ్య రైతుల నమ్మకాన్ని ఒమ్ము చేసేవిధంగా నీటిని పాలేరుకు తరలించే కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. అంతేకాక సీతారామ రీడిజైనింగ్ వల్ల గోదావరి నీటిని ఆంధ్రకు తరలించే కుట్రలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సీతారామ నీటిని ఇల్లెందు నియోజవర్గానికి అందేలా రూ.3వేల కోట్లను కేటాయించడం జరిగిందని డీపీఆర్ సైతం పూర్తయిన నేపథ్యంలో ఆర్థిక శాఖవద్ద నిలిచిపోయాయని ఫలితంగా ఎన్నికలు రావడం వల్ల ఆ ఫైల్ అక్కడే నిలిచిపోయిందని మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ అన్నారు. ఏది ఏమైనా సీతారామ ప్రాజెక్టుతో నియోజకవర్గ ప్రజలు కన్న కలలు నెరవేరేవిధంగా గోదావరి నీటిని ఇతర ప్రాంతాలకు తరలించకుండా నియోజకవర్గానికి అందించేలా ఎమ్మెల్యే, మంత్రి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీజీబీకేఎస్ ఇల్లెందు వైస్‌ప్రెసిడెంట్ జాఫర్ హుస్సేన్, ఎన్డీ నాయకులు నాయిని రాజు, బుర్ర వెంకన్న, బోడ బాలు, గిన్నారపు రాజేశ్, నెమలి నిఖిల్, బాలకృష్ణ, శివ, రవి, నాగేందర్, మంగ్య, రైతులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమరయ్య 75వ వర్ధంతిని జయప్రదం చేయండి



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** జులై 4వ తేదీన కొత్తగూడెంలో జరిగే దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ ఊక్లా కోరారు. మంగళశారం ఏఐకెఎంఎస్ జిల్లా కార్యవర్గ సమవేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జూన్ 30వ తేదీన మహబూబాబాద్ పట్టణంలో జరిగిన సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పిలుపులో బాగంగా జులై 4వ తేదీన కొత్తగూడెం పట్టణంలో ఏఐకెఎంఎస్ ఆధ్వర్యంలో రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దొడ్డి కొమరయ్య భస్వాములకు వ్యతిరేకంగా పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడిన తీరును వివరించారు. దొడ్డి కొమరయ్య ఆశయాల సధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి లక్షలాది ఏకరాల భూములను పేదలకు అందేలా ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ సభకు అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంత చేయాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, రామ్మూర్తి, పూనం సమ్మయ్య, భూక్య శివ తదితరులు పాల్గొన్నారు.

## కొమరయ్య వర్ధంతి సభ పోస్టర్ల ఆవిష్కరణ

**గుండాల, ప్రభాతవార్త:** భూమి కోసం, భూక్తి కోసం, దేశ విముక్తి కోసం నైజాంకు వ్యతిరేకంగా పోరాడి దొడ్డి కొమరయ్య అమరుడయ్యాడని ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎన్డీ గుండాల మండల కార్యదర్శి ఆరెం నరేశ్, డివిజన్ నాయకులు యాసారపు వెంకన్న అన్నారు. 4న ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. సభను అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎస్పీ ఆదేశాలతో ఇల్లెందులో వాహనాల తనిఖీ



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు పట్టణంలోని జగదాంబ సెంటర్‌లో మంగళవారం సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో నెంబర్‌ప్లేట్ లేకండా నడుపుతున్న 25 వాహనాలను గుర్తించినట్లు సిఐ పేర్కొన్నారు. అంతే కాకుండా లైసెన్సులు, ఇన్సురెన్స్‌లేని వాహనాలను సైతం గుర్తించి వాహనదారులకు జరిమానా విధించడంతోపాటు నెంబర్‌ప్లేట్ లేని వాహనాలకు సంబందించి నెంబర్‌ప్లేట్ ఏర్పాటు చేసిన తర్వాతనే



వాహనాలను పంపించడం జరుగుతుందని అన్నారు. అనంతరం డీఎస్పీ బానుచంద్ వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించే సమయంలో ప్రమాదానిక గురైతే ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని ఫలితంగా కుటుంబ సభ్యులు నిరాధారంగా మారుతారని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ నెంబర్‌ప్లేట్ కలిగి ఉండాలని, లైసెన్స్, ఇన్సురేన్స్‌లు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. కొత్త చట్టాలపైనా డీఎస్పీ వాహనదారులకు అవగాహన కల్పించారు. అంతే కాకుండా సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. అంతే కాకుండా మద్యం సేవించి వాహనాలను నడపడం వల్ల వచ్చే అనర్థాలను వివరించారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# కేజీబీవి కార్మికుల సమస్యలపై నేడు ఛలో కలెక్టరేట్




**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** కస్తూరిబా గాంధీ హాస్టల్స్‌లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ సమస్యల పరిష్కారంకై నేడు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఇఫ్టూ జిల్లా కార్యదర్శి యాకూబ్‌షావళి, కేజీబీవీ యూనియన్ జిల్లా కార్యదర్శి గోనెల రమేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో ఇఫ్టూ ముఖ్యనాయకులు సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 470 కేజీబీవీ విద్యాలయంలో 5వేలకు మంది నాన్ టీచింగ్ కార్మికులు పనిచేస్తున్నారని వారికి శ్రమకు తగ్గ ఫలితం దక్కడం లేదని పేర్కొన్నారు. ఎన్నికల ముందు కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చాక విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు బేసిక్‌పేని నిర్ణయించి వేతనాలను చెల్లించాలని, రిటైర్మెంట్ అవుతున్న మహిళా కార్మికులకు రూ.10లక్షలు చెల్లించాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తీర్పు ఇచ్చినప్పటికీ కనీస వేతనం రూ.26వేలు చెల్లించడం లేదని అన్నారు. కేజీబీవి విద్యాలయాల్లో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ నేడు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని ఈ కార్యక్రమాన్ని కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ ఏరియా కమిటీ అధ్యక్షుడు పాయం వెంకన్న, సభ్యులు నరేశ్; పాండు, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఓల్వోడంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ ఇల్లెందు ఏరియా ఆధ్వర్యంలో ఉపరితలగనుల పరిసర ప్రాంత యువకులకు, భూనిర్వాసితులకు, ఉదోయగుల, మాజీ ఉద్యోగుల పిల్లలకు హెవీ మోటార్ డ్రైవింగ్ శిక్షణను ఇవ్వనున్నట్లు జీఎం జాన్ ఆనందర్ తెలిపారు. ఈ ఓల్వో డ్రైవింగ్ శిక్షణకు 10వ తరగతి ఉత్తీర్ణులై 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు మధ్య ఉండాలన్నారు. ఆసక్తిగల యువకులు ఏరియాలోని ఎంవీటీసీ కార్యాలయంలో సంబందిత జిరాక్స్‌లు విద్యఅర్హత, కులధృవీకరణ, వయసునిర్ధారణ, చిరునామా, హెవీ మోటార్‌లైసెన్సు జిరాక్స్ కాపీలను 10.07.2024లోపు అందజేయాలని తెలిపారు.

## బొగ్గు బ్లాకులను సింగరేణికే అప్పగించాలి

**రుద్రంపూర్, జూలై 2 - ప్రభాతవార్త:** కేంంద్ర పభ్రుత్వం నిర్వహిస్తున్న బొగ్గు గనుల వేలాన్ని వ్యతిరేకిస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు బ్లాకులు అన్నింటినీ సింగరేణి సంస్థకే అప్పగించాలని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన జీఎం కార్యాలయాల ముట్టడి, ధర్నా ఉంటుందని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎండీ సత్తార్‌పాషా, శనిగరపు కుమార్, నటరాజ్, ఎస్‌కే గౌస్, విప్లవరెడ్డి, అశోక్, సకినాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

- విద్యా ,వైద్యం పట్ల అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలి.- ప్రజలనుండి ఫిర్యాదులు వస్తే క్షమించేదే లేదు.

## - సమీక్షా సమావేశంలో
## ఎంఎల్ఏ జారె ఆదినారాయణ





**దమ్మపేట రూరల్ , ప్రభాతవార్త :**
వర్షాకాల ప్రభావం దృష్ట్యా ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు సూచనలు, జాగ్రత్తలు పాటించే విధంగా ప్రజలను చైతన్యవంతం చేయాలని, అదే క్రమంలో గ్రామంలో పారిశుద్య పనులపై పంచాయితీ ప్రత్యేకాధికారులు చొరవతీసుకొని పనులు చేయించాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ అధికారులకు సూచించారు. ప్రజలు అసౌకర్యాలకు గురౌతున్నట్లు వారి నుండి ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా సంబంధిత అధికారులను ఉపేక్షించేది లేదని ఆగ్రహించారు. మంగళవారం స్థానిక మండల కేంద్రంలో ఎంపిపి సోయం ప్రసాద్ అధ్యక్షతన జరిగిన అధికారుల సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్బంగా పలు శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. ఇప్పటి వరకు మండల స్థాయిలో జరిగిన అభివృద్ధిని శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు పున: ప్రారంభం కావడంతో విద్యార్థులకు, పాఠశాలలకు కావలసిన మౌలిక వసుతులు ఏర్పాట్ల గురించి చర్చించారు. అదే విధంగా గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్ల నిర్మాణాలు, వంతెనలు, డ్రైనేజీ వ్యవస్థ గురించి ఆరా తీశారు. మండలంలో జరుగుతున్న వివిద శాఖల పురోగతి, సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించారు. విద్యుత్ శాఖాధికారులతో సమన్వయం పాటించాలని, వారి సూచనల మేరకు పామాయిల్ చెట్లను పెంచాలని పామాయిల్ రైతాంగానికి సూచించారు. ఒక్క పామాయిల్ రైతు గురించి ఆలోచన చేస్తే ఆ విద్యుత్ లైన్ల ఏర్పాటు ప్రశ్నార్థకం అవుతుందన్నారు. సాధ్యమైనంతవరకు విద్యుత్ లైన్లకు అడ్డుగా వచ్చే ప్రాంతాలలో పామాయిల్ మొక్కలను పెంచకుండా విద్యుత్ శాఖాధికారులకు సహకరించాలన్నారు. అదేమాదిరిగా భూ సమస్యలపై రైతులు ఇప్పటికీ ఇబ్బంధులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. ధరణి పోర్టల్ లో సమూల మార్పులు త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోతుందని , అప్పటి వరకు వీలైనంత త్వరగా ధరణీ పోర్టల్ ద్వారా వచ్చే సమస్యలను అధికారులు అధిగమించాలని కోరారు. పోడుభూముల సమస్యలు తలెత్తకుండా అధికారులు చొరవచూపాలని వాటిని సరిష్కరించే దిశగా ప్రయత్నించాలని రెవిన్యూ శాఖ అధికారులను కోరారు. ఈ క్రమంలోనే అటవీశాకాధికారులు పోడు రైతులతో చర్చలు జరిపి సమస్యలు తలెత్త కుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ లో ప్రత్యేకంగా మహిళలకు రక్తహీనత లేకుండా తగు అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.సమయం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఒకరినొకరు కలుపుకుంటూ మండలంలో ఎక్కడా కూడా సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య వస్తే తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కార మార్గం చూపుతానన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో రవీంద్రరెడ్డి, జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, కోపరేటివ్ చైర్మన్ ఎల్లిన రాఘవరావు , వివిద శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్‌లను వారం లోగా పూర్తి చేయాలి



**దమ్మపేట రూరల్ ప్రభాతవార్త :**
ధరణి పోర్టల్ ద్వారా పెండింగ్ లో ఉన్న పనులను వారం లోగా పూర్తి చేయాలని కలక్టర్ ఆదేశించారు. మండల తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలక్టర్ జితేష్ .వి. పాటిల్ ఆకస్మికంగా మంగళవారం సందర్శించారు. కలక్టర్ రాకను గమనించిన తహశీల్దార్ సిహెచ్. నరేష్ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. రికార్డులను పరిశీలించారు. అన్ని రికార్డులు సక్రమంగా ఉండటంతో కలక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.ధరణిలో ఉన్న టి.ఎం.33, జి.ఎల్.ఎమ్ లను వారం రోజుల్లో పూర్తి చేయాలని ధరణి ఆపరేటర్ రమేష్ కు సూచించారు. ఆకస్మికంగా కలక్టర్ సందర్శనతో ఎటువంటి ఇబ్బంధులు లేకపోవడంతో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంధి ఊపిరి పీల్చుకున్నారు.

# దళిత పోలీస్ అధికారుల పట్ల నిర్లక్ష్య వైఖరి తగదు

**కొత్తగూడెం, జూలై 2 - ప్రభాతవార్త:**
దళిత పోలీస్ అధికారుల పట్ల నిర్లక్ష్య వైఖరి తగదని, తక్షణమే సీఐ జితేందర్‌రెడ్డిని , సిబ్బందిని సస్పెండ్ చేయాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేస్తామని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ రెండు రోజుల క్రితం మహబూబాబాద్‌లో పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడటం జరిందని, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడని, సీఐ వేదింపుల వల్లనే తాను ఈ నిర్ణయం తీసుకున్నాడని స్పష్టమైందని, అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని, వెంటనే యాక్షన్ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు బెజ్జంకి ఐలయ్య, బూడిద నాగరాజు, కందుకూరి వెంకటాద్రి, భరత్, గండమల్ల జానీ, తిరుపతి, రామకృష్ణ, ఉపేందర్, కార్తీక్, సాయి, రవి, వెంకట్రాములు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్లేట్లు పంపిణి



**దమ్మపేట,ఏజెన్సీ,జులై,2 ;ప్రభాతవార్త**
;మండల పరిధిలోని ముష్టిబండ జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతన్న విద్యార్థిని,విద్యార్థులకు అశ్వరావుపేట లయన్స్ అధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు దుపకుంట్ల దుర్గరావు,డిస్టిక్ ఆఫిసర్ దారా మల్లిఖార్జునరావు,అత్యం వెంకటేశ్వరావు,కల కోట సత్యనారాయణ 70 మంది విద్యార్థిని,విద్యార్థులకు భోజన ప్లేట్లు పంపిణి చేశారు.ఈ సందర్బంగా వారు మట్లాడుతూ అయన్స్ క్లబ్ అధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమలు నిర్వహించటం జరుగుతుందని అందులో భాగంగానే పిల్లలకు ప్లేట్లు పంపిణి కార్యక్రమం చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రాధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

# క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు జిల్లాస్థాయి ఎంపికలు



**కొత్తగూడెం స్పోర్ట్స్, జూలై 2 - ప్రభాతవార్త:**
తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాల కోసం స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో మంగళవారం జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికల్లో సుమారుగా అన్ని మండలాల నుంచి 120 మంది బాలబాలికలు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో వీరందరిలో 9 బ్యాటరీ టెస్టులు నిర్వహించారు. ఈ టెస్టుల్లో జిల్లా నుంచి 14 మంది బాలురు, 10 మంది బాలికలు రాష్ట్రస్థాయి ఎంపిక అయ్యారు. ఈ నెల 9, 10 తేదీల్లో హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయని, ఎంపికైన వారిని పంపించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడల అధికారి సంజీవరావు తెలిపారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

# తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



**దమ్మపేట, జూలై 2 ప్రభాతవార్త:**
దమ్మపేట తహశీల్దార్ కార్యాలయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ క్రమంలో కార్యాలయంలో రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం ధరణి పోర్టల్‌లో ఉన్న సమస్యల పరిష్కారం, ఇతర అంశాలపై స్థానిక సిబ్బందికి ఆయన సూచనలు, సలహాలు అందజేశారు. దమ్మపేటకు చెందిన పలువురు రైతులు తమ సమస్యలపై కలెక్టర్‌కు వినతులు అందజేశారు. ఈ క్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్ తహశీల్దార్ కార్యాలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో రైతులు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలను, రైతుల కష్టాలను కలెక్టర్‌కు ఆయన వివరించారు. ఈ విషయంపై కలెక్టర మాట్లాడుతూ దరణికి సంబంధించిన పనులు పూర్తి అవుతున్నాయని త్వరలోనే సమస్యలను పూర్తి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా ధాన్యానికి మద్దతు ధర నిర్ణయించాలి




**అశ్వారావుపేట రూరల్, జూలై 2 ప్రభాతవార్త:**
మండల కేంద్రం అశ్వారావుపేటలో రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. సంఘ రాష్ట్ర కమిటి సభ్యులు కొక్కెర పాటి పుల్లయ్య మాట్లాడుతూ స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను అమలు చేయాలన్నారు. ఎప్పటి కప్పుడు సాగు వ్యయం పెరుగుతున్నా దానికి అనుగుణంగా పంటల ధరలు పెరగక పోవడంతో రైతు దివాళా తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతును ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం వివిధ రకాల పంటలకు మద్దతుధర ప్రకటించాలని, స్వామి నాథన్ కమీషన్ ప్రతిపాదనలను తక్షణమే అమలు చేయాలని, ధాన్యానికి మద్దతు ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు తగరం జగన్నాధం, గడ్డం సత్యనారాయణ, గడ్డం వెంకటేశ్వరావు, కలపాల భద్రం, సీసం రాముడు పాల్గొన్నారు.

# రేపు రైతు భరోసాపై సమీక్ష సమావేశం

**అశ్వారావుపేట రూరల్, జూలై 2 ప్రభాతవార్త:**
రేపు అనగా గురువారం మండల కేంద్రం అశ్వారావుపేటలో రైతు భరోసాపై సమీక్ష సమావేశం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా పథకం మీద రైతుల వద్ద నుండి అభిప్రాయ సేకరణ నిర్వహించేందుకు గాను 4వ తేదీ ఉదయం 10గంటలకు ఈ సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు హాజరౌతారని కావున రైతలందరూ పాల్గొని తమ విలువైన అభిప్రాయాలను తెలపాలని కోరారు.

# డాక్టర్స్ అకాడమీ.. దగా..!

**ఖమ్మం ప్రభాతవార్త:**
నీట్ ర్యాంకుల మాటున ఓ కోచింగ్ సెంటర్ అడ్డగోలు వసూళ్లకు తెరలేపింది. మనల్ని ఎవడు ఆపేది! అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి విద్యార్థులను, ఇతర కోచింగ్ సెంటర్ల నిర్వహకులను రెచ్చగొట్టే ధోరణితో రంకెలేస్తోంది. ఖమ్మం కేంద్రంగా డాక్టర్స్ మెడికల్ ఆకాడమీ గత కొన్నేళ్లుగా సాగిస్తున్న వసూళ్ల దందా ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎటువంటి అనుమతులు లేనప్పటికి ఓ అధికారి అండదండలతో ఈ ఆకాడమీ సాగిస్తున్న ఫీజుల దందా కోట్లకు పరిగెత్తింది. తొలుత గట్టయ్యసెంటర్ బిఆర్ఎస్ భవనం ఎదురుగా ఓ భవంతిలో నీట్ కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. విద్యార్థుల తాకిడి ఎక్కువ కావడంతో మరో బ్రాంచిని ఎన్‌టిఆర్ సర్కిల్ బైపాస్‌రోడ్డు ప్రాంతంలో మూడు బహుళ అంతస్థులను అద్దెకు తీసుకున్నారు. అక్కడ కూడా విద్యార్థులు తాకిడి మరింత పెరిగిపోతూ ఉండటంతో బల్లెపల్లిలో 3వ బ్రాంచ్‌ను ఏర్పాటు చేశారు. ఈ మూడు బ్రాంచీల్లో దాదాపు 800 మంది విద్యార్థులు నీట్ కోచింగ్ తీసుకుంటున్నారు. ఒక్కొక్క విద్యార్థి నుంచి రూ1లక్ష 60వేలు మొదలుకొని రూ.1లక్ష 90వేల వరకు వసూళ్లు చేస్తున్నారు. కోచింగ్ సెంటర్‌లో రాత్రింబవళ్లు భోజనం వసతితో ఉంటే ఒక రేటు, రాత్రి బస చేయకుండా విద్యార్థులు ఇంటికి వెళితే మరో రేటు ఇలా సుమారుగా ఏడాదికి రూ.10కోట్ల రూపాయల ఫీజులను విద్యార్థుల నుంచి యథేచ్ఛగా అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారు.



**- విద్యార్థుల అడ్మిషన్లు ఒక కాలేజిలో.... రాత్రింబవళ్లు కోచింగ్ ఆకాడమీలో -**

నీట్ పరీక్షల్లో ర్యాంకులు సాధించాలన్నా విద్యార్థుల కలను క్యాష్‌గా మలుచుకుంటున్నారు. చదివేవాడు ఎక్కడ ఉన్నా చదువుతూనే ఉంటాడు. చదువు రాని వాడు వెనక వరుసలో మిగిలిపోతాడు. కాని డాక్టర్స్ మెడికల్ ఆకాడమీ మాత్రం వసూళ్ల పర్వంలో ప్రథమ ర్యాంకును సాధించారు. విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్లు ఒక కాలేజిలో పొంది ఆ కాలేజికి ప్రతిరోజు విద్యభ్యాసం కోసం వెళ్లాల్సి ఉంటుంది. ఆ కాలేజీలోనే అటెండెన్స్ పడాల్సి ఉం ది. కానీ ఆ కాలేజికి ర్యాంకులు రావాలని పేరు గొప్పగా ఉందని చెప్పుకోవడం కోసం కొందరు విద్యార్థులను ఎంపిక చేసి కోచింగ్ సెంటర్లకు పంపిస్తున్నారు. ఆయా కళాశాలకు అందాల్సిన మూట అడ్డదారిలో అందుతూనే ఉంది. విద్యార్థులు కాలేజిలో విద్యాభాసం పొందాల్సి ఉండగా లక్షలాది రూపాయలు చెల్లించి కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకోవడం విశేషం. ఇది చట్టరీత్యా నేరం కూడా.. కాలేజిలో ఉండాల్సిన విద్యార్థి ప్రతిరోజు కాలేజికి పోకుండా కోచింగ్ సెంటర్లలో రాత్రింబవళ్లు అక్కడే హాస్టల్ వసతిని గడుపుతూ కోచింగ్ తీసుకోవడం వెనుక ఆయా కాలేజిల హస్తం లేకపోలేదు. కోచింగ్ చెబుతున్న నిర్వహకులే బహిరంగంగా ఆయా కాలేజిల పేర్లు ప్రస్తావిస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఖమ్మంలో నీట్ పరీక్షల్లో ర్యాంకులు పొందిన కాలేజిలు ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఆకాడమీలో కోచింగ్ పొందిన వారు కావడం ఇక్కడ చెప్పుకోదగ్గ విశేషం. ఇటు కోచింగ్ నిర్వహకులు అటు అడ్మిషన్ ఇచ్చిన కాలేజిలు ఇరువురు కుమ్మక్కై విద్యార్థుల నుంచి అడ్డదారిలో లక్షలాది రూపాయలు వసూళ్లు చేస్తున్నారన్న విషయాన్ని గమనించాలి. వీటిని పసిగట్టి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం, ద్వితియ సంవత్సరం విద్యార్థులు కాలేజిలకు రాకుండా అటెండెన్స్ లేకుండా వ్యవహారిస్తున్న తీరును జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులకు తెలిసి కూడా తెలియనట్లు వ్యవహారించడం కోట్లాది రూపాయల అక్రమదందాలో పాలుపంచుకున్నట్లు వెల్లడవుతోంది.

**- ఉన్నతస్థాయి అధికారులు తనిఖీలు చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి -**

జిల్లా స్థాయి ఉన్నతాధికారులు తక్షణమే ఆయా ఆకాడమీలలో తనిఖీలు చేస్తే వాస్తవాలు వెలుగులోకి రానున్నాయి. కోచింగ్ మాటున కోట్లాది రూపాయలు వసూళ్లకు పాల్పడుతూ అడ్డగోలుగా ఇంటర్ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న తీరును ఎండగట్టాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. విద్యార్థుల తల్లిదండ్రులు ఇప్పటికే తీవ్ర ఆందోళనలో ఉన్నారు. కూలీ, నాలీ చేసుకొని విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లేందుకు కాయకష్టం చేసి విద్యార్థులను చదివించాలనుకుంటే అక్రమార్కులంతా ఓ చోట చేరి తమ జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఇష్టానుసారంగా లక్షలాది రూపాయలు వసూళ్లు చేస్తున్న కూడా ఆశించిన మేరకు ఫలితాలు రావడం లేదని ఆయా కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకొని ర్యాంకులు రాక విద్యార్థులు కన్నీరు పెడుతున్న బాధితులు రోజురోజుకు పెరిగిపోతున్నారు. కొంత మందికే ర్యాంకులు వస్తున్నప్పటికి వందలాది మంది విద్యార్థులు ఇంటిమొఖం పట్టాల్సి వస్తుంది. జరిగిన తీరుపై ఆయా ఆకాడమీ సెంటర్లలో వెళ్లి తనిఖీలు చేపట్టి ప్రత్యేకంగా ప్రతి విద్యార్థిని ప్రశ్నిస్తే వాస్తవాలు వెలుగులోకి రానున్నాయి. ఆయా విద్యార్థులు ఏ కాలేజిల్లో అడ్మిషన్ తీసుకున్నారో తెలిపోతుంది. కోచింగ్ సెంటర్లలో రాత్రింబవళ్లు ఇక్కడే తిష్టవేసి కోచింగ్ తీసుకోవడంపై ఉన్న మతలబు తేలిపోతుంది. ఎటువంటి అనుమతులు ఆకాడమీలకు లేనప్పటికి రెగ్యులర్ విద్యార్థులను ర్యాంకుల మాటున కూడవేసి వారిని ఆకర్షిస్తూ ప్రలోభాలకు గురిచేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇంట

**కోచింగ్ మాటున కోట్లు వసూళ్లు**
**"రాయల్" గా ఏడాదికి రూ.10కోట్ల అక్రమ దందా**
**అడ్మిషన్లు ఒక చోట.... కోచింగ్‌లు మరో చోట**
**అనుమతులు లేకుండానే అడ్డగోలుగా వసూళ్లు**
**ఆకాడమీలకు ఆజ్యంపోస్తున్న ఓ అధికారి**
**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**




ర్మీడియట్ విద్యాశాఖ అధికారులు నిత్యం పర్యవేక్షణ చేపట్టి ఇటువంటి వ్యవహారాలను నియంత్రించి ఉండగా కనీసం ఆ చాయల్లో కూడా వెళ్లడం లేదు. బ్రాంచీలకు బ్రాంచీలు ఏర్పాటు చేసి ఇంటర్ రెగ్యులర్ విద్యార్థులను కోచింగ్ సెంటర్లను చేర్చుకొని కోచింగ్ ఇస్తుంటే అధికారులు చూస్తు ఉండటంపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**- ర్యాంకుల మాటున నిప్పురాజేస్తున్న ఆకాడమీలు**

ఖమ్మంలో హార్వెస్ట్, శ్రీ చైతన్య, రెజోనెన్స్,న్యూవిజన్, వెలాసిటి, కృష్ణవేణి, ఇలా చెప్పుకుంటు పోతే చిన్న చితక జూనియర్ కాలేజిలు అదే విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థులు మా ఆకాడమీలోనే చేరి కోచింగ్ తీసుకుంటున్నారని అక్కడ అడ్మిషన్లు పొంది అకాడమీల్లో రాత్రింబవళ్లు తిష్టవేసి నీట్ కోచింగ్ తీసుకుంటున్నారని వందకు పైగా ర్యాంకులు సాధించిన ఓ ఆకాడమీ ప్రచారం చేసుకోవడం ప్రస్తుతం ర్యాంకుల మాటున నిప్పు రాజేసినట్లయింది. పేరు మోసిన విద్యాసంస్థలకు ర్యాంకులు వచ్చాయంటే అది మా పుణ్యమే అనే కోవలో ప్రచారం చేసుకోవడం విశేషం. ఆయా కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రస్తుతం అకాడమీలో తిష్టవేసి ఉండటం ఇక్కడ చెప్పుకోదగ్గ పరిణామం. అంటే అక్రమార్కులంతా ఒక్కటై విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారన్న అంశం తెటతెల్లమైనట్లు చెప్పుకోవాలి. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న విద్యార్థుల్లో అత్యధిక ర్యాంకులు తమ ఆకాడమీకే వచ్చాయని ప్రభుత్వ ఎంబిబిఎస్ సీట్లలో 177 సీట్లు సాధించామని ఆకాడమీ గొప్పలు చెప్పుకుంటుంది. ఒక సంవత్సరం 9 ర్యాంకులు, మరో సంవత్సరం 18 ర్యాంకులు ఇలా 49, 75,95,177 ర్యాంకులు సాధించామని మనల్ని ఎవడు ఆపేదంటూ కరపత్రాలు ముద్రించి విచ్చలవిడిగా ప్రచారం చేస్తున్నారంటే పైన తెలిపిన జూనియర్ కళాశాలల నిర్వహకుల హస్తం ఈ ఆకాడమీకి అందిస్తున్నట్లు తేటతెల్లమవుతుంది. ఏడాదికి రూ.10కోట్ల మేర ఫీజులు రూపంలో డబ్బులు పోగేసుకుంటున్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అయా కళాశాలల నిర్వహకులే తేల్చుకోవాల్సి ఉంది.

డియం జూనియర్ కాలేజి పేరుతో గత ఏడాది అనుమతులు వచ్చాయని నిర్వహకులు చెప్పుకుంటున్నారు. ఈ కాలేజికి 800 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొంది ఉంటే అధికారులు ఏ అంశాన్ని పరిగణలోకి తీసుకొని అనుమతులు ఇచ్చారో, ఒక్కొక్క తరగతి గదికి 40 మందికి అనుమతులు ఇస్తున్నట్లు అధికారులు లెక్కలు చూపితే ఒక్క భవనంలో 800 మంది విద్యార్థులకు ఎలా అనుమతులు ఇచ్చారో ఆ భవనానికి ఉన్న కెపాసిటి, ఫైర్ సెఫ్టీ ఇతర సదుపాయాలు ఏ మేరకు ఉన్నాయో పరిగణలోకి తీసుకున్నాకనే అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. గత ఐదేండ్లుగా ఆకాడమీ పేరుతో అడ్డగోలుగా ఫీజులు వసూళ్లకు పాల్పడుతుంటే తమ కాలేజిలోనే అడ్మిషన్లు పొందారని ఆ విద్యార్థులే కోచింగ్ తీసుకుంటున్నారని బయటకు ప్రచారం చేస్తున్నారు. కానీ పదుల సంఖ్యలో ఉన్న కళాశాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ మకాం వేయడం వెనుక మతలబు ఏమిటో ఉన్నతాధికారులే లెక్కలు తేల్చాల్సిందే.

**- ప్రభుత్వ ఆదాయానికి గండి -**

పదికోట్ల రూపాయల టర్నోవర్ ఏడాదికి వసూళ్లు చేస్తుంటే జిఎస్టీ అధికారులు, ఇతర ఐటి అధికారులు ఎక్కడ నిద్రపోతున్నారో అర్థం కావడం లేదు. సామాన్య ఉద్యోగి రూ.20వేల జీతం పొందుతుంటే అతని జీతంలో నుంచి నిర్ధాక్షిణ్యంగా జిఎస్టీ కట్ అవుతోంది. బయట మార్కెట్‌లో ఏదైనా వస్తువు కొనాలంటే దాదాపు 12శాతం మేర జిఎస్టీ వసూళ్లు చేస్తుంటారు. ఈ ఆదాయమంతా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చేరుతుంది. కానీ ఆకాడమీ పేరుతో విద్యార్థుల నుంచి వసూళ్లు చేసే ఫీజులు ఏకంగా పదికోట్లు టర్నోవర్ కొనసాగుతుంటే ఇంత పెద్ద మొత్తం నుంచి రావాల్సిన ట్యాక్స్ ప్రభుత్వానికి రాకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. ఐటి అధికారులు జిఎస్టీ ఇతర శాఖలకు చెందిన అధికారులు స్పందించి ఈ ఆకాడమీలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారో వారి నుంచి వసూళ్లు చేసిన సొమ్ము ఎంత వాటిల్లో ప్రభుత్వానికి ఏమైనా ట్యాక్సీల రూపేనా చెల్లించారా అనే కోణంలో ఆరా తీయడం అవసరం లేకపోలేదు. ఇంత పెద్ద మొత్తంలో బ్లాక్ దందా నగరం నడిబోడ్డులో కొనసాగుతుంటే అధికార యంత్రాంగం ఏమి చేస్తుందో అంతు పట్టని పరిస్థితి. ప్రచారం మాటున పెద్ద ఎత్తున ప్రకటనలు విడుదల చేస్తున్న వాటి నుంచి కూడా జిఎస్టీ వసూళ్లు చేయడం లేదు. ప్రతి రూపాయి కూడా అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లుతున్నాయనే ప్రచారం సాగుతోంది.

**- జిల్లా కలెక్టర్ తక్షణమే రంగంలోకి దిగాల్సిన అవసరం ఉంది -**

జిల్లా కలెక్టర్ తక్షణమే రంగంలోకి దిగి ఇటువంటి ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఏర్పడింది. ఇటువంటి వ్యక్తులు ఖమ్మం నగరంలో ఎంత మంది ఉన్నారో ఆయా ఆకాడమీల నిర్వహకులపై విచారణ చేపట్టి ప్రభుత్వ ఆదాయానికి రావాల్సిన ఆదాయాన్ని బ్లాక్ దందా చేస్తున్న ఆకాడమీలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే విధంగా జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ఏ కళాశాలల్లో పొందారో అయా విద్యార్థులు కళాశాలల్లో లేకుండా కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందుతున్న విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహించిన కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారి పర్మిషన్లను రద్దు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బాధిత తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

విద్యను వ్యాపారంగా మలుచుకుంటున్న ఇటువంటి వ్యక్తులను ఉక్కుపాదంతో అణిచినప్పుడే విద్యావ్యవస్థ గాడిలో పడుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# టెన్షన్.. టెన్షన్..!

**-మన్యంకు వరద ముప్పు**
**-గత సీన్ రివర్స్ అయితే ..?!**
**-కీలకం ఈ రెండు నెలలు**
**-శాశ్వత పరిష్కారానికి మార్గమే లేదా ..?**

**భద్రాచలం, ప్రభాతవార్త :**
వర్షాకాలం వచ్చేసింది. ఏజెన్సీకు వరద ముప్పు ఉంది. సర్వత్రా టెన్షన్ మళ్లీ మొదలైంది. జూలై, ఆగష్టు నెలలే కీలకం. వరదల నుంచి ఏజెన్సీను రక్షిస్తామన్న పాలకుల హామీ అటకెక్కింది. 2022 వరకు భీభత్సం సీను రివర్స్ అయితే ఈ సారి పరిస్థితి ఏంటన్న ఆందోళన మన్యమంతా నెలకొంది. మరో వైపు జిల్లా అధికార యంత్రాంగం అంతా కొత్త ముఖాలే ...

**-మన్యంకు వరద ముప్పు :**

వర్షాలు పడుతున్న నేపథ్యంలో భద్రాచలం మన్యంకు వరద ముప్పు పొంది. భద్రాచలం ప్రస్తుతం ఏడడుగుల మేరకు గోదావరి ప్రవహిస్తోంది. సాధారణంగా జూలై, ఆగష్టు మాసాల్లో పడే వర్షాల తాకిడికి భద్రాచలం మన్యం అంతా జలమయం అవుతుంది. హుటాహుటిన వరద బాధితులు సురక్షిత ప్రాంతాలకు చేరుకుంటారు. ఇది ప్రతి ఏటా నిత్యకృత్యంలా మారింది. పోలవరం ప్రాజెక్టు తెరపైకి రావడంతో అప్పటి నుంచి గోదావరి బాధలు మరీ పెరిగిపోయాయి. ఏడాదికి ఏడాది వరద బాధితల సంఖ్య రెట్టింపు అవుతుంది. వరదల నుంచి భద్రాచలం మన్యాన్ని కాపాడే ప్రయత్నమే జరగడం లేదు. వరదల నుంచి ఏజెన్సీ ప్రజలను కాపాడేందుకు రూ.1000 కోట్లు కేటాయిస్తున్నట్లు మాజీ సీఎం కేసిఆర్ ప్రకటించారు. వరద బాధితులకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామన్నారు. ప్రత్యేక కాలనీలు కట్టిస్తామన్నారు. ఇవేమీ అమలుకు నోచుకోలేదు. కంటి తుడుపు చర్యగా ... ఆఖరి క్షణంలో భద్రాచలం మిగులు కరకట్ట పనులు మంజూరు చేశారు. రూ.38.45 కోట్ల అంచనా వ్యయంతో భద్రాచలం కరకట్ట పనులు జరుగుతున్నాయి. 700 మీటర్ల పొడువునా ఈ కరకట్ట పనులు చేపట్టారు. ఈ పనులు కేవలం 40 శాతం మాత్రమే పూర్తయ్యాయి. రెవిట్మెంట్ ఇంకా చేయలేదు. కేవలం మట్టి పనులు మాత్రమే జరిగాయి. వరదలు వస్తే ప్రస్తుతం జరుగుతున్న నూతన కరకట్ట ఏ మేరకు నిలుస్తుంది ...? వరద తాకిడిని ఎలా ఆపుతుంది అన్నది ప్రశ్నార్థకంగా మారింది. రెండేళ్ళ క్రితం వచ్చిన పెద్ద గోదావరికి భద్రాచలం సమీప ఆంధ్ర, ఎటపాక వద్ద కరకట్టకు గండిపడి వరద నీరు భద్రాచలం పట్టణంలోకి ప్రవేశించింది. ఈ ప్రాంతం ఆంధ్రలో ఉండడంతో ఆ కరకట్ట మరమ్మత్తులు పనులు చేయలేదు. గోదావరి ఈ సారి మళ్ళీ 70 అడుగుల దాటి ప్రవహిస్తే పరిస్థితి ఏమిటో అంతుచిక్కని విధంగా మారింది భద్రాచలం కరకట్ట 8 స్లూయిస్‌లు రిపేర్లు గతంలో చేపట్టినప్పటికి కరకట్ట కూడా అంతంత మాత్రమే ఉన్నాయి. పట్టణంలోని విస్తా కాంప్లెక్స్ వద్ద ఉన్న స్లూయిస్ వద్ద పెద్ద పెద్ద మోటార్లు అందుబాటులో ఉంచాల్సిన పరిస్థితి నెలకొంది. కొత్తకాలనీ వద్ద కూడా పెద్ద మొత్తంలో మోటార్లను సిద్ధంగా ఉంచాలి. దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాల్లో సైతం ప్రతి ఏటా గోదావరి బాధలు తప్పడం లేదు. ఆయా ప్రాంతాలకు తరూ రాకపోకలు నిలిచిపోతున్నాయి. పెద్ద ఎత్తున పంట పొలాలు దెబ్బతింటున్నాయి. పశువులను కూడా రైతులు కోల్పోతున్నారు.

**-ఈ రెండు నెలలు కీలకం**

భద్రాచలం ఏజెన్సీని జూలై, ఆగష్టు నెలలో గోదావరి వరదలు అతలాకుతలం చేస్తుంటాయి. గతంలో వచ్చిన వరదలను పరిశీలిస్తే 1986 ఆగష్టు 16వ తేదీన భద్రాచలం వద్ద 75.6 అడుగులు అత్యధిక గోదావరి నీటిమట్టం నమోదైంది. ఇదే ఇప్పటి వరకు రికార్డు. అయితే 1990 ఆగష్టు 24వ తేదీన 70.8 అడుగుల గోదావరి వచ్చింది. అయితే ఇటీవల 2022 సంవత్సరం జూలై 16వ తేదీన 71.3 అడుగుల గోదావరి నీటిమట్టం నమోదైంది. ఇది ఇప్పటి వరకు అతిపెద్ద రెండవ గోదావరి. జూలై, ఆగష్టు నెలలోనే అత్యధిక గోదావరి వరదలు నమోదు అవుతున్నాయి. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 43 అడుగులు దాటితే మొదటి ప్రమాద హెచ్చరిక, 48 అడుగుల దాటితే రెండవ ప్రమాద హెచ్చరి, 53 అడుగుల దాటితే మూడవ ప్రమాద హెచ్చరికను జారీ చేస్తారు. భద్రాచలం వద్ద గత వరదల పట్టికను పరిశీలిస్తే అనేకసార్లు జూలై, ఆగష్టు నెలలోనే మూడవ ప్రమాద హెచ్చరిక పలుమార్లు దాటి గోదావరి ప్రవహించింది. 1988 జూలై నెలలో 57.3 అడుగులు, 2022 జూలైలో 71.3 అడుగులు,2023 జూలై 56.1 అడుగులు, 1981 ఆగష్టులో 58.9 అడుగులు, 1983 ఆగష్టులో 63.5 అడుగులు, 1986 ఆగష్టు 75.6, 1996లో 70.8 అడుగులు, 2000 ఆగష్టులో 54.6, 2001 ఆగష్టులో 53.8, 2002 ఆగష్టులో 50, 2006 ఆగష్టులో 66.9, 2007 ఆగష్టులో 53.7, 2010 ఆగష్టులో 59.7, 2013ఆగష్టులో 61.6, 2020 ఆగష్టులో 61.6 అడుగులు గోదావని నీటి మట్టం నమోదైంది.

**-శాశ్వత పరిష్కార మార్గమే లేదా ..?**

భద్రాచలం ఏజెన్సీ ప్రజలను గోదావరి వరదల నుంచి శాశ్వతంగా రక్షించే పరిష్కార మార్గమే లేదా అన్న ఆవేదన ఏజెన్సీలో దీర్ఘకాలికంగా నెలకొంది. వరదల సమయంలో ప్రతి ఏటా ఏజెన్సీ వాసులు ప్రాణ, ధన, ఆస్తి నష్టం చవిచూస్తున్నారు. 2022 సంవత్సరంలో వచ్చిన అతిపెద్ద రెండవ గోదావరి సందర్భంగా ఆనాడు భద్రాచలం వచ్చిన నాటి సీఎం కేసిఆర్ భద్రాచలం ఏజెన్సీ వాసుల రక్షణార్థం రూ.1000 కోట్లతో కరకట్టలు, వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించి ప్రత్యేక కాలనీలో ఏర్పాటు తదితర హామీలు ఇచ్చారు. భద్రాచలం వద్ద గోదావరి ఇరువైపులా కరకట్టల నిర్మాణం ఆనాడు ప్రచారం జరిగింది. అనంతరం ఈ ఆలోచన అటకెక్కింది. వరదల సమయంలో ప్రతి ఏటా .. స్థానికులను ఓరటించే మాటలు చెప్పడం తప్ప శాశ్వత పరిష్కార మార్గమే ఏ ప్రభుత్వాలు కూడా చూపడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు రూపేనా .. భద్రాచలం వరద ముంపుకు గురవుతుంది. పోలవరం బ్యాక్ వాటర్ ఏజెన్సీకు పెనుముప్పుగా తయారైంది. కొద్ది వర్షాలకే పెద్ద గోదావరి నమోదువుతుంది. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా .. భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతంపై దృష్టి సారించి వరద ముప్పు నుంచి ఏజెన్సీ ప్రజలను రక్షించేందుకు శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది జిల్లా ఉన్నతాధికారులందరూ కొత్త ముఖాలు కావడం గమనార్హం. జిల్లా కలెక్టర్, భద్రాచలం ఐటిడిఏ పీవో, ఆర్డీవో తదితర అధికారులందరూ ఇటీవలే బదిలీపై జిల్లాకు వచ్చారు. ప్రస్తుతం గోదావరి వరదలు ప్రారంభమైన నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంతాల్లోని జోనల్, సెక్టోరియల్ అధికారులు అప్రమత్తం చేయాల్సి ఉంది. వరద సమీక్షా సమావేశాలు పెద్ద ఎత్తున నిర్వహించి స్థానిక అధికారులకు తగు సూచనలు, సలహాలు ఇవ్వడంతో పాటు, వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## ప్రజల సమస్యలపై అవగాహనకు తోడ్పడిన పీపుల్స్‌మార్చ్

## పీపుల్స్‌మార్చ్‌కు నేటితో ఏడాది పూర్తి

# భట్టి విక్రమార్క క్రేజ్ పెంచిన పాదయాత్ర

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**



మండుటెండల్లో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని తలపిస్తూ పంచకట్టు తలపాగాతో మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యాప్తంగా చేసిన పాదయాత్ర తెలంగాణ ప్రజలను, అటు కాంగ్రెస్ కేంద్ర అదిష్టానాన్ని ఆకర్షించారు. మొన్నటి ఆసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంలో ప్రధానంగా పనిచేసిన అంశాల్లో ప్రస్తుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నిర్వహించిన పిపుల్స్ మార్చ్ పాదయాత్ర కూడా ప్రధాన పాత్ర పోషించిందని చెప్పవచ్చు. అదిలాబాద్ నుంచి రాష్ట్ర చివరి గ్రామం వరకు ఎన్ని అడ్డంకులు వచ్చినా అధిగమిస్తూ ప్రజలను కలుసుకొని వారి సమస్యలను వింటూ అధ్యయనం చేస్తూ సాగించిన పాదయాత్ర భట్టి విక్రమార్కకు, ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన అవగాహన పెంచుకునేందుకు బాగా



ఉపయోగపడింది. పాదయాత్ర అనంతరం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కానీ భట్టి విక్రమార్క ఆ పాదయాత్ర ద్వారా ప్రజలకు ఎంతో దగ్గరయ్యారు అనే విషయం మొన్నటి ఆసెంబ్లీ ఎన్నికల్లో అందరికీ అర్ధమైంది. మొదట ఆయన తాను ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గంలో ప్రజా ప్రస్థానం పాదయాత్ర మొదలుపెట్టి నియోజకవర్గ మొత్తం కాలినడకన తిరిగి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన అంశాలను ఆయన అధ్యయనం చేశారు. దాని ఫలితంగానే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మధిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి శరవేగంగా అడుగులు వేస్తున్నారు. అదే ప్రజా ప్రస్థానం పాదయాత్రను రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా పూర్తి చేసి రాష్ట్ర ప్రజల మన్ననలు పొందారు. ప్రజలు ప్రభుత్వం నుంచి ఏమి కోరుకుంటున్నారో వారు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటో ఆ పాదయాత్ర ద్వారా క్షేత్రస్థాయిలో ఆయనకు స్వయంగా అనుభవంలోకి వచ్చింది. ప్రతి అంశాన్ని రాసుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా సమస్యల పరిష్కారానికి కార్యచరణ రూపొందించడంలో ప్రభుత్వంలో భట్టి విక్రమార్క కీలకపాత్ర పోషిస్తున్నారని చెప్పవచ్చు. ఆయన పాదయాత్ర పూర్తి చేసి సరిగ్గా నేటికి సంవత్సరం పూర్తి అవుతున్న సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆపార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విజయవంతంగా సాగిన తమ నాయకుడి పాదయాత్ర గురించి నాయకులు పలు అంశాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఖమ్మంలో టిపిసిసి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పోట్ల మాట్లాడుతూ ప్రజాస్వామిక తెలంగాణలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సరికొత్త చరిత్రను లిఖించిందని అన్నారు.1360కిలోమీటర్లు సాగిన పాదయాత్రలో మొత్తం 36శాసనసభ నియోజకవర్గాల్లో 26స్థానాలు,7లోక్‌సభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసిందని తెలిపారు. కాంగ్రెస్ భావజాలం సిద్ధాంతాల కోసం పనిచేసే భట్టి విక్రమార్క సృష్టించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ప్రభంజన జయకేతనమే నేటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమలో వీరితో పాటు పిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా సేవాదళ్ మైనారిటీ, ఎస్సీ సెల్ అద్యక్షులు సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సెన్, బొడ్డు బొందయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, పల్లెబోయిన చంద్రం పాల్గొన్నారు.




## బీటీపీఎస్ ప్రమాదంపై సమగ్ర నివేధిక అందజేయాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 2 :*



భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) నందు పిడుగుపాటుకు ట్రాన్స్ ఫార్మర్ కాలిపోయిన ప్రమాదంపై సమగ్రనివేధికను తయారుచేసి అందించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం బీటీపీఎస్‌ను సందర్శించి పిడుగుపాటుకు దగ్ధమైన జనరేషన్ ట్రాన్స్ ఫార్మర్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పిడుగుపాటు కారణంగా వాటిల్లిన నష్టం అంచనా వివరాలతోపాటు ప్రమాదంపై అధికారులు త్వరగా నివేధిక తయారు చేయాలని అన్నారు. జెన్కో డైరెక్టర్(థర్మల్) లక్ష్మయ్య, విద్యుత్‌సౌధ సీఈ జనరల్ రత్నాకర్, బీటీపీఎస్ సీఈ బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు బహుమతులు అందుకోవాలి

**- మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 2 :*



మహిళలకు డీలక్స్ బస్సుల్లో ప్రయాణించి బహుమతులు అందుకోవాలని మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి అన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు, హైదరాబాద్ రూట్‌లో తిరిగే డీలక్స్ బస్సు సర్వీసుల్లో మహిళలు ప్రయాణించి ఆర్టీసీ సంస్థ అందజేస్తున్న విలువైన బహుమతులు పొందాలన్నారు. మహిళలు డీలక్స్ బస్సుల్లో ప్రయాణించి దిగే సమయంలో తమ టికెట్ వెనుకభాగంలో అడ్రస్, ఫోన్ నెంబర్ రాసి అదే బస్సులో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బాక్సులో వేయాలన్నారు. టికెట్లు వేసిన బాక్సును 15రోజులకు ఒక్కసారి ఓపెన్‌చేసి లక్కీడ్రా తీయడం జరుగుతుందన్నారు. ఈ డ్రాలో గెలుపొందిన మహిళా ప్రయాణికులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని, అందుకు మహిళలు చేయాల్సిందల్లా డీలక్స్ బస్సుల్లో ప్రయాణం చేయడమేనన్నారు. ఈ సమావేశంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని మాపక ప్రమాణాలు పాటించాలి

**ఫైర్ అధికారి వినోద్ కుమార్**

*పినపాక, జూలై 02, ప్రభాతవార్త*



ప్రభుత్వ, ప్రయివేటు, చిన్నతరహా పరిశ్రమల్లో అదేవిధంగా విద్యాలయాల్లో నిరంతర జనసంచార సముదాయాల్లో తప్పని సరిగా అగ్ని మాపక ప్రమాణాలు పాటించాలని నూతన ఫైర్ అధికారి వినోద్ కుమార్ అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన మంగళవారం మాట్లాడుతూ మండల పరిధిలోని ఇండస్ట్రీయల్ , ప్రయివేట్ పాఠశాల, కళాశాల యాజమాన్యాలు అగ్ని మాపక ప్రమాణాలు పాటించాలని సూచించారు. అగ్ని ప్రమాదం జరిగినట్లయితే అత్యవసర సమయంలో 101 నెంబర్‌కి సమాచారం అందించినట్లతే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సేవలు అందిస్తారని తెలిపారు. ప్రజలు అగ్ని మాపక అత్యవసర సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

## మణుగూరు మున్సిపాలిటీని గ్రామపంచాయతీలుగా మార్చాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంకు సీపీఐ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 2 :*



మణుగూరు మున్సిపాలిటీని రద్దుచేసి గ్రామపంచాయతీలుగా మార్చాలని కోరుతూ మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలం ప్రజాభవన్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మున్నా లక్ష్మికుమారి, దుర్గ్యాల సుధాకర్, ఆర్.లక్ష్మినారాయణ, సర్వర్, కుటుంబరావు, భిక్షం, జీవీ, వీరయ్య, రమేష్, కోటేశ్వరరావు, ప్రసాద్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్లకు ఘనసన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 2 :*



మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రముఖ డాక్టర్లందరినీ ఘనంగా సన్మానించినట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు సత్యప్రకాష్ మంగళవారం తెలిపారు. మణుగూరు పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.కోటేశ్వరరావు, డాక్టర్ సునీల్, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ శశిధర్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ వీరశేఖర్‌లను సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ పాస్ట్‌ప్రెసిడెంట్ గాజుల పూర్ణచందర్‌రావు, గాజుల రమేష్‌కుమార్, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, కముజు చంద్రమోహన్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, చింతపల్లి శ్రీరాములు, భూక్యా ప్రసాద్, మీరాహుస్సేన్, ఎం.శ్రీనివాస్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు మహాజన సభను విజయవంతం చేయాలి

**సహకార సంఘం అధ్యక్షులు రవిశేఖర్ వర్మ**

*పినపాక, జూలై 02, ప్రభాతవార్త*

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పినపాక పరిధిలో గల రైతులు బుధవారం మధ్యాహానం 2 గంటలకు మండల కేంద్రంలో గల రైతు వేదికలో జరగనున్న రైతు భరోసా అత్యవసర మహాజన సభలో అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంఘం అధ్యక్షులు రవి శేఖర్ వర్మ కోరారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం సంఘం కార్యాలయంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలు గురించి సలహాలు, సూచనలు తెలియజేయాలని ఆయన కోరారు. సమావేశంలో రైతులు అందించిన సూచనలు, సలహాలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం వల్ల రైతులకు ప్రభుత్వం నుంచి మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంఘం పరిధిలోని రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని వారి అమూల్యమైన సలహాలు, సూచనలు అందించాలని కోరారు.

## ఈ నెల 4న మొరంపల్లి బంజర సంత పాట

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

ఈ నెల 4న మోరంపల్లి బంజర గ్రామపంచాయతీ నందు సంత పాట నిర్వహించడం జరుగుతుందని మోరంపల్లి బంజర గ్రామపంచాయతీ కార్యదర్శి భవాని అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ .. గురువారం ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయం నందు డీఎల్‌పీవో సుదీప్ అధ్యక్షుడు ప్రత్యేక అధికారి జములారెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ వేలంపాట నిర్వహించడం జరుగుతుందని అన్నారు వేలంపాటలో పాల్గొను వారు గ్రామపంచాయతీకు ఏ విధమైన బకాయిలు ఉండకూడదన్నారు. కాల పరిమితి ఈ నెల 5 నుంచి 31 మార్చి 2025 వరకు ఉంటుందన్నారు. పాట సమయంలో రూ.1లక్ష డిపాజిట్ కట్టాలన్నారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులకు సన్మానం

*సారపాక, ప్రభాతవార్త :*



ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర సారపాక నందు జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో పేరొందిన పలువురు వైద్యులను మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గం తరుపున ప్రెసిడెంట్‌గా ఎన్నుకోబడిన జీడీవీ ఎడి నాయుడు, సెక్రటరి సాయిరాం తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ప్రముఖ వైద్యులు డా.మోహన్‌రావు, డా.రాజశేఖర్, డా.పవన్‌కుమార్, డా.రామకృష్ణ, ఐటీసీ డాక్టర్‌లు డా.విజయ్ కుముకి, డా.నిఖిల్, డా.అమృత సింధులను సన్మానించారు. కార్యక్రమంలో కే.రాంబాబు, కే.రవికుమార్, చెంగల్‌రావు, పుపుల్ల కుముద్, మంగి చంద్రశేఖర్, శివరామకృష్ణ, రో.ప్రతాప్, జీ.చాంగ్, భాషా, రా.గొల్లపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వర్క్ ఇన్‌స్పెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పవన్‌కుమార్

*కార్పొరేషన్, జూలై 2, ప్రభాతవార్త:*



వర్క్ ఇన్‌స్పెక్టర్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఖమ్మం నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న గుడిబండ్ల పవన్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. హైద్రాబాద్‌లోని ఇందిరాపార్కులో ఆదివారం తెలంగాణ రాష్ట్రలో నగరపాలక సంస్థలు, పురపాలికలు, నగర పంచాయితీల్లో పనిచేస్తున్న వివిధ జిల్లాలకు చెందిన వర్క్ ఇన్‌స్పెక్టర్లు, రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించి తొలి కార్యక్రమాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో ఖమ్మం నగర పాలక సంస్థ నుంచి ఇన్‌స్పెక్టర్ గుడిబండ్ల పవన్‌కుమార్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు.పవన్‌కుమార్‌తో పాటు ఖమ్మం నగర పాలక సంస్థలో ఇన్‌స్పెక్టర్లుగా పనిచేస్తున్న గడ్డమణుగు శ్రీనివాసరావు,వేముల శ్రీకాంత్‌ఉ ఉమ్మడి ఖమ్మంజిల్లా ఈసి సభ్యులుగా ఎన్నుకున్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్‌లో 24గంటలు సిబ్బందిని ఏర్పాటు చేయాలి

**ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్‌కు సిపిఐ వినతి**

*ఖమ్మం,జూలై 2, ప్రభాతవార్త:*

ప్రభుత్వ ఆసుపత్రిలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా 24గంటలపాటు సిబ్బందిని రోగులకు అందుబాటులో ఉంచాలని అందుకు అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో సూపర్టెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. వాతావరణం మార్పువల్ల వచ్చే అంటు వ్యాదులు విషజ్వరాలకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం సందర్భంగా సూచించారు. బెడ్స్ లేక పెషెంట్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గతంలో ఒక బెడ్ మీద ముగ్గురిని ఉంచి చికిత్స అందించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. టెస్టులు రాత్రిపూట కూడా టెస్టు చేయాల్సిన అవసరం ఉందని, టెస్టులకు బయట రాయకుండా మొత్తం గవర్నమెంట్ హాస్పిటల్‌లోనే టెస్టులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి సాంబశివారెడ్డి, 3టౌన్ ఏరియా కార్యదర్శి నూనె శశిధర్, జ్వాలా, నరసింహారావు, ముజంమేల్, నిజాంపేట్ యాకుబ్, రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# బాలకార్మికుల వివరాలు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి

- బాలకార్మిక వ్యవస్థ సమూల నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి
- ఆపరేషన్ ముస్కాన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు



*కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:* బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ పదవ విడత కార్యక్రమం ఈ నెల 1 నుంచి 31వ తేదీ వరకు జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో అమలు చేయడం జరుగుతోందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ ముస్కాన్ అధికారులు, సిబ్బందితో కలిసి ఎస్పీ కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సబ్ డివిజన్ పరిధిలో ఒక ఎస్సై, నలుగురు సిబ్బందిని ఒక బృందంగా నియమించడం జరిగిందని, పోలీసులు శాఖతో పాటు ఇతర శృాఖలో అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 5 ప్రత్యేక బృందాలు ఈ నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్ 10లో భాగంగా బాలకార్మికులను గుర్తించడానికి దాడులు నిర్వహిస్తారని తెలియజేశారు. ఎక్కడైనా బాల కార్మికులను గుర్తిస్తే వెంటనే 1098 లేదా డయల్ 100 లేదా స్థానిక పోలీసు అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ ఆపరేసన్ ముస్కాన్ జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ బృందాలలో నియమించబడిన పోలీసు అధికారులు, సిబ్బంది చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ అధికారులతో ఐఎంఎ ఫంక్షన్ హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్‌బీ సీఐ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు రెడ్డి, విద్యాశాఖ అధికారి అన్నామణి, లేబర్ డిపార్ట్‌మెంట్ నుంచి షర్ఫుద్దీన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సుమిత్రాదేవి, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ సందీప్, ఎస్సైలు రమాదేవి, విజయలక్ష్మీ, రవి, తిరుపతి, సోమేశ్వర్, ఏసోబు, శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.







# రక్షణ సిబ్బంది వృత్తి నైపుణ్యాలను మరింత పెంచుకోవాలి



*కొత్తగూడెం సింగరేణి, ప్రభాతవార్త:* సింగరేణి రక్షణ సిబ్బంది వృత్తి నైపుణ్యాలను మరింతగా పెంపొందించుకోవాలని ఏరియా సెక్యూరిటీ, శిక్షణాధికారి ఎండీ.జాకీర్ హుస్సేన్ అన్నారు. ఎస్అండ్‌పీసీ ట్రైనింగ్ సెంటర్, కార్పొరేట్‌లో సింగరేణి వ్యాప్తంగా ఉన్న సెక్యూరిటీ గార్డులకు దశల వారిగా పునఃశ్చరణ శిక్షణా తరగతులను ప్రారంభించారు. మంగళవారం 77వ బ్యాచ్ సెక్యూరిటీ సిబ్బందితో తరగతులు మొదలయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సెక్యూరిటీ అధికారి మాట్లాడుతు రక్షణ సిబ్బందిలో మానసిక, దేహదారుఢ్యం, వృత్తి నైపుణ్యాలను పెంపొందించేలా రూపొందించిన శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నూతనంగా విభాగంలోకి వస్తున్న ఉద్యోగులకు ప్రాథమిక, ఇండక్షన్ శిక్షణను ఇస్తామని, ఇప్పటికే విధుల్లో ఉన్నవారికి రిఫ్రెషర్ ట్రెనింగ్, ఫస్ట్ ఎయిడ్, ఫైర్‌ఫైటింగ్, అన్‌ఆర్మ్‌డ్ కంబాట్, ట్రాఫిక్ కంట్రోల్, ఇంటెలిజెన్స్, పీటీ మరియు డ్రిల్ ఇన్‌స్ట్రక్టర్ ట్రెనింగ్‌లు ఉంటాయన్నారు. రెండువారాల పాటు మూడు విభాగాల్లో కొనసాగనున్న శిక్షణలో పీటీ విభాగంలో ఆర్‌టీసీ, వీటీసీ, స్విమ్మింగ్, యోగాలో తర్ఫీదు, డ్రిల్ విభాగంలో ఫుట్‌డ్రిల్, లారీ డ్రిల్, సెరియోనియల్ డ్రిల్, సెక్యూరిటీ ఆపరేషన్స్ ట్రైనింగ్‌లో సెక్యూరిటీ చట్టాలు, ఫిజికల్ సెక్యూరిటీ, ప్రైవేట్ డిఫెన్స్ హక్కు, మెటీరియల్స్, ఫస్ట్ ఎయిడ్ మరియు ఫైర్ ఫైటింగ్, ఆధునాతన సెక్యూరిటీ విజ్ఞానము, ఇంటర్నల్ మరియు ఎక్స్‌టర్నల్ ఫ్యాకల్టీ ద్వారా బోధన కార్యక్రమాలు ఉంటాయన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను విధులకు అన్వయిస్తు మెరుగైన పనితీరును ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, అన్ని ఏరియాల నుంచి వచ్చిన సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# వనమహోత్సవ లక్ష్యాలను సాధించాలి



*కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:* వనమహోత్సవ లక్ష్యాలను సాధించేలా అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా అటవీశాఖాధికారి కృష్ణగౌడ్‌తో కలిసి నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు వనమహోత్సవం జిల్లావ్యాప్తంగా 65.14లక్షల మొక్కలను నాటేలా నిర్ణయించామన్నారు. ఆయా శాఖలకు ఇచ్చిన లక్ష్యాలను సాధించడానికి అవసరమైన మొక్కలను అటవీశాఖ నర్సరీ నుంచి తీసుకోవడానికి ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించి, గుంతల తవ్వకం చేపట్టలన్నారు. నాటిన మొక్కలను సంరక్షించాలని, ప్రతి మొక్కను జియోట్యాగింగ్ చేయాలన్నారు. పాఠశాలల ఆవరణలో మునగ, కరివేపాకు, చింత, ఉసిరి, వెలగ మొక్కలను తప్పనిసరిగా నాటించాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని కాలువలకు ఇరువైపులా సుబాబుల్ మొక్కలు నాటాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యాచందన, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సంపూర్ణత అభియాన్‌ను విజయవంతం చేయాలి: కలెక్టర్

*కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త:* వెనుకబడిన ప్రాంతాల్లో జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు ఆకాంక్షిత జిల్లాల్లో (ఆస్పిరేషనల్ డిస్ట్రిక్స్,ఆస్పిరేషనల్ మండల్) నిర్వహిస్తున్న సంపూ ర్ణత అభియాన్‌లో విద్య, వైద్యం, పౌష్టికాహారం, వ్యవసాయం, సామాజిక అభివృద్ధి తదితర అంశాల్లో గుండాల మండలం సాధించిన పురోగతిని తెలుసుకున్నారు. ఎంపిక చేసుకున్న అంశాల్లో రాబోయే మూడునెలల్లో వందశాతం పురోగతిని సాధించేలా ఈనెల 4న జిల్లాస్థాయి సమావేశాన్ని, 5న గుండాల మండల స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. వైద్యశాఖ ఇంటింటి సర్వే చేపట్టి గర్భిణీ మహిళల గుర్తించి, వారికి రక్తపోటు, మధుమేహం పరీక్షలను నిర్వ హించాలని, పౌష్టికాహారాన్ని అందించాల న్నారు. వ్యవసాయానికి సంబందించిన భూసార పరీక్షలు చేసి సాయిల్ హెల్త్‌కార్డులను అందించాలన్నారు.



మహిళా సంఘాలకు రుణాల ను అందించేలా సంబందిత అధికారులు వాటి అమ లును పర్యవే క్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యాచందన, సీపీఓ శ్రీనివాస్‌రావు, మహిళా శిశు సంక్షేమాధికారి విజేత, వైద్యాశాఖాధికారి భాస్కర్‌నాయక్ , ఏడీ సాయి, సీఎంవో నాగరాజశేఖర్, నవనీత్ పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## రోడ్డు ప్రమాదంలో కాలుకోల్పోయిన కానిస్టేబుల్‌కు చెక్కును అందజేసిన ఎస్పీ



*కొత్తగూడెం క్రైం, జూలై 2 - ప్రభాతవార్త:* గత సంవత్సరం డిసెంబర్ నెలలో బూర్గంపాడు వదనద జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీరామ్‌కు మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు రూ.7లక్షల నగదును చెక్కు రూపంలో అందజేశారు. రోడ్డు ప్రమాఆనికి గురై కాలు కోల్పోయిన కానిస్టేబుల్ శ్రీరామ్ చికిత్స తీసుకొని కృత్రిమ కాలు ధరించడానికి సెంట్రల్ ఫ్లాగ్ ఫండ్ నుంచి ఈ నగదును అందజేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... వివిధ ప్రాంతాల నుంచి విధులకు హాజరవుతూ నిత్యం ప్రయాణాలు చేసే పోలీసు అధికారులు, సిబ్బంది తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వర్తించే పోలీసు అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ ఏవో జయరాజు, సూపరింటెండెంట్ సత్యవతి,ఆర్ఐ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య వర్ధంతి సభను జయప్రదం చేయండి



*చంద్రుగొండ, జూలై 2 - ప్రభాతవార్త:* ఈ నెల 4వ తేదీన జరిగే దొడ్డి కొమరయ్య వర్ధంతి సభను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య తెలంగాణ సాయుధ పోరాటం తొలి అమర వీరుడు వర్ధంతిని ఖమ్మంలోని భకనత రామదాసు కల్యాణ మంటపంలో జరుగుతుందని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావ్, కారం వెంకటేశ్వర్లు, భీముడు, తోలెం వెంకటేశ్వర్లు, కుమారి, లక్ష్మీ, ఈదమ్మ, రాజమ్మ, సావిత్రి, పార్వతి పాల్గొన్నారు.

## ఎస్సై ఆత్మహత్యా యత్నానికి కారకులను శిక్షించాలి

*చంద్రుగొండ, జూలై 2 - ప్రభాతవార్త:* అశ్వారావుపేట ఎస్సై ఆత్మహత్యాయత్నానికి కారకులైన వారిని శిక్షించాలని చంద్రుగొండ మాలమహానాడు యువజన విభాగం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బడుగు గణేష్ మాట్లాడుతూ.... పోలీస్ కిందిస్థాయి సిబ్బంది అవమానాలను తట్టుకోలేక ఆత్మహత్య ప్రయతననం చేసుకున్నాడని ప్రభుత్వానికి సంబంధించిన విభాగంలోనే వివక్షత బాగా ఉందని, అది అంతం అవ్వలేదని, ఇదే వివక్షత కొనసాగితే ఉద్యోగాలు చేయలేరని అన్నారు. ఈ ఆత్మహత్యా యత్నానికి కారకులైన సీఐ, ఇతర పోలీసు సిబ్బందిని వెంటనే డిస్మస్ చేయాలని, కేసు తాలూకా పూర్వాపరాలను ఉన్నతాధికారులతో ఇంటరాగేట్ చేయాలని , లేని పక్షంలో జిల్లా ప్రధాన కేంద్రంలో నిరసన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బేటి నాగబాబు, బడుగు నాగేశ్వరరావు, పానెం నరేందర్, తలారి అరవింద్, తలారి పవన్, కల్యాణి, బడుగు లవన్‌కుమార్, గురవయ్యలు పాల్గొన్నారు.

# 80 కుటుంబాలో సీపీఐలో చేరికలు

## - ప్రజాక్షేత్రంలో ఉండే పార్టీలకు, నాయకులకే మనుగడ
## - నియోజకవర్గంలో సీపీఐకి తిరుగులేదు- ఎమ్మెల్యే కూనంనేని



**పాల్వంచ టౌన్, జూలై 2 - ప్రభాతవార్త:** మండలంలోని పాండురంగాపురం తండా గ్రామంలో బానోత్ దస్రు, బానోత్ రవి, బానోత్ దర్జీ, మాజీ వార్డు మెంబర్లు బానోత్ నీలా ఆధ్వర్యంలో 50 కుటుంబాలు, పాత సూరారం గ్రామంలో మహేష్, సాధినేని శివకృష్ణ, రెడ్డిబోయిన సతీష్, నునావత్ సుమన్‌ల ఆధ్వర్యంలో 30 కుటుంబాలు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా సమక్షంలో



80 కుటుంబాలు మంగళవారం సీపీఐలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి ప్రాథమిక సభ్యత్వాన్ని నాయకులు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ... ప్రజాక్షేత్రంలో ఉండే పార్టీలకు నాయకులకే మనుగడ ఉంటుంది అని అన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోనే తెలంగాణ నియోజకవర్గానిది ప్రత్యేక స్థానం ఉందని, నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు సీపీఐ పార్టీ అండదండగా ఉండి వారి సమస్యలను తీరనచడంలో ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల విశ్వనాథం, అడుసుమిల్లి సాయిబాబు, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, దుగ్గిరాల సుధాకర్, వంగ వెంకట్, అన్నారపు వెంకటేశ్వర్లు, మన్యం వెంకన్న, ఇల్లెందులపాడు మాజీ సర్పంచ్ భూక్యా రమేష్, ఇరుకులపాటి సుధాకర్, నెల్లూరి సతీష్, కొత్త సురేష్, జకరయ్య, ఆవుల సతీష్, వైఎస్ గిరి, వేములపల్లి రాజశేఖర్, భూక్యా విజయ్, ఎస్‌కే లాల్‌పాషా, జక్కుల సురేష్, ఆడెపు పెద్ద వెంకటరామయ్య, బండారి నాగేశ్వరరావు, గుగులోత్ డేవిడ్, జక్కుల లింగేశ్వర్, భరత్, వెంకట్‌నారాయణ, సత్యనారాయణ, పులిగుజ్జు రాంప్రసాద్, లచ్చిరాం పాల్గొన్నారు.

## సీతారామా ప్రాజెక్టును పాత డిజైన్ ప్రకారం నిర్మించాలి

### - ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య



**జూలూరుపాడు, జూలై 2 - ప్రభాతవార్త:** సీతారామా ప్రాజెక్టును పాత డిజైన్ ప్రకారం నిర్మించాలని అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వినోభానగర్ గ్రామ సమీపంలో లింక్ కెనాల్ నిర్మాణం చేపట్టిన ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి బ్రహ్మంలు మాట్లాడుతూ....గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం రోళ్లపాడు, లలితాపురం చెరువుల ద్వారా ఉమ్మడి జిల్లాకు నీరు అందించే విధంగా సీతారామా ప్రాజెక్టు డిజైన్‌ను రూపొందించారని, నేడు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆ డిజైన్‌ను పక్కన పెట్టి వారి స్వప్రయోజనాల కోసం వినోభానగర్ నుంచి ఏర్కూరు లింకు కెనాల్ నిర్మాణం చేపడుతున్నారని విమర్శించారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు ఇప్పటికైనా పాత డిజైన్ ప్రకారమే సీతారామా ప్రాజెక్టు నిర్మాణం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం గోపాలరావు, పరుచూరి వెంకటేశ్వరరావు, నూతలపాటి వెంకటేశ్వర్లు, బుర్ర వెంకన్న, దేవరకొండ శంకర్, బానోత్ ధర్మ, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, సహకార సంఘం పూర్వాధ్యక్షుడు కొమ్మినేని కృష్ణయ్య, నాగుల్‌మీరా, యాసా రోశయ్య, బానోత్ మధు పాల్గొన్నారు.

## వన మహోత్సవం పని ప్రదేశాలను పరిశీలించిన ఎంపీడీవో

**పెద్దఅడిశర్లపల్లి,జూలై02,ప్రభాతవార్త:** వన మహోత్సవం కోసం మండలంలో 31 గ్రామపంచాయతీలో గుర్తించిన పనులను ఎంపీడివో ఎల్.చంద్రమౌళి పరిశీలించారు. మంగళవారం గర్తించిన పనులను పరిశీలించి, పని ప్రదేశంలో గుర్తించిన విషయలను ఎ అధికారులకు సలహాలు,సూచనలు ఇచ్చారు. 31 గ్రామ పం చాయతీలో ఉపాధికూలీలతో గుంతలను తీపించాల న్నారు, పంచాయతీ కార్యదర్శులు,ఉపాధిహామి సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేసి టార్గెట్‌లను పూర్తిచేయాలని ఆయన కోరారు,

## గుండెపుడి బ్యాంకు మేనేజర్‌కు సన్మానం



**జూలూరుపాడు, జూలై 2 - ప్రభాతవార్త:** మండలంలోని గుండెపుడి గ్రామీణ వికాస బ్యాంకు మేనేజర్ నమ్రత కుమారి వైరాకు బదిలీపై వెళ్లడంతో గ్రామంలో చాలా మంది రైతులకు కొత్తగా బ్యాంకు ఖాతాలను ఓపెన్ చేయడం, రైతులకు సహాయ సహకారాలు అందించి మంచి సేవా కార్యక్రమాలు చేసినందుకు గాను రైతులంతా ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో దుద్దుకూరి శ్రీనివాసరావు, గాదె కృష్ణయ్య, శ్రీనివాసరావు, కొమ్మినేని కృష్ణమూర్తి, దుద్దుకూరి సుమంత్, గాదె రామకృష్ణ, వేల్పుల గోపాలకృష్ణ, కంచర్ల హరీష్, బానోత్ నరసింహారావు,చిలుకూరి శ్రీనివాసరావు, కల్యాణపు నరేష్, తూము కోటయ్య, గాదె సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలిపోలేదు

**లక్ష్మీదేవిపల్లి, జూలై 2 - ప్రభాతవార్త:**



ఈ నెల 30వ తేదీన 'వార్తా' పత్రికలో ప్రచురితమైన బ్లాక్ మార్కెట్‌కు ఎరువులు అనే కథనానికి వ్యవసాయ అధికారులు స్పందించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదేశాల మేరకు మంగళవారం ఏవో రాకేష్ మండలంలోని బంగారుచెలక ప్రంతంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఎరువులు ఏవీ కూడా బిల్ జనరేట్ చేయకుండా ఇవ్వడం లేదని గుర్తించారు. డీవో నంబర్ వచ్చి ప.ఈవోఎస్ మెషీన్‌లో ఎంటర్ చేసిన తర్వాత మాత్రమే రైతుల అత్యవసర పరిస్థితి దృష్ట్యా లారీ నుంచి నేరుగా వారు తెచ్చుకున్న ట్రాక్టర్‌కు రైతులే తీసుకెళ్లినట్లు పలువురు రైతులు వాంగ్మూలం ఇచ్చారన్నారు. ఈ విషయంలో నిబంధనలు ఏవీ అతిక్రమించలేదని, ఎక్కడైనా ఎవరైనా ఆధీకృత డీలర్లు ఎరువుల వ్యాపారులను నియమ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



**పాల్వంచ టౌన్, జూలై 2 - ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో రాహుల్‌గాంధీ హిందువులపై అవమానకరంగా మాట్లాడినందుకు బీజేపీ పాల్వంచ అంబేద్కర్ సెంటర్‌లో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. హిందువులను అవమానించే విధంగా మాట్లాడటం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు రాపాక రమేష్, నర్సుదాసు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల రైతులకు రుణాలు ఇవ్వండి: కొత్వాల



**పాల్వంచ, జూలై 2 - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గిరిజన రైతులకు పంపిణీ చేసిన పోడు భూములకు వెంటనే రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు బ్యాంకు అధికారులను కోరారు. మండల పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాలైన ఉల్వనూరు, మల్లారం, లక్ష్మీదేవిపల్లి, బంజర, రేగులగూడెం, చంద్రాలగూడెం ప్రాంతాలకు చెందిన రైతులకు పట్టాలు పంపిణీ చేశారని, వారికి సకాలంలో పంట రుణాలు ఇస్తే వారికి మేలు జరుగుతుందని అన్నారు.

స్థానిక స్టేట్ బ్యాంక్ కిన్నెరసాని శాఖకు కొతత్వాల ఆయా ప్రాంతాల రైలుతను తీసుకెళ్లి రుణాలపై మాట్లాడారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణ అనంతరం గిరిజనులకు పోడు పట్టాల పంపిణీ చేశారని, వ్యవసాయ సీజన్ ఆరంభమవుతున్న తరుణంలో వారికి రుణాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఉల్వనూరు ప్రాంత రైతులు ఎక్కువగా పత్తి, వరి, మొక్కజొన్న పంటలు పండిస్తారని, వారికి సరిపడా పెట్టుబడులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి నుంచి ధరఖాస్తులు స్వీకరించి అర్హులైన పోడు రైతులకు పంట రుణాలు ఇచ్చి, గిరిజనులకు ఆదుకునేలా చర్యలు తీసుకునేలా బ్యాంకు అధికారులకు చొరవ చూపించాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ కొరనాల వెంకటతేజ, అసిస్టెంట్ మేనేజర్ ప్రకాష్‌రావు, ఉల్వనూరు మాజీ సర్పంచ్ వాసం రుద్ర, మాజీ వార్డు మెంబర్ స్వర్ణలత, కాంగ్రెస్ నాయకులు ముగితే ముసలయ్య, గండు భరత్‌లు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులతో 8,211కుటుంబాలకు చేయూత

## -రూ. 7కోట్ల 59లక్షలు పంపిణీ -వేతనాలు అందక ఉపాధి హామీ కూలీల ఇక్కట్లు

### - సుమారు రూ. 18లక్షల కోసం 6వారాలుగా కూలీల నిరీక్షణ -కొత్త నిబంధనలతో నష్టపోతున్న కూలీలు

కారేపలి, జూలై 2, ప్రభాతవార్త :
ఉపాది హామీ పనులు చేస్తున్న కూలీలకు వేతనాలు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారు. పనులు పూర్తి అయ్యి నెలలు దాటుతున్న వేతనాలు చెల్లింపులలో ఆలస్యం అవుతుండడంతో అనేక మంది కూలీలు నిరీక్షిస్తున్న తీరు ఇది. వివరాలలోకి వెళితే.... సింగరేణి మండలం 41గ్రామ పంచాయితీ పరిధిలో ఇటీవల కాలంలో చేపట్టిన ఉపాధి హామీ పనులు పూర్తి అయ్యాయి. ఈ సంవత్సరం 3లక్షల 77వేల 535 పని దినాలను ఉపాధి హామీ కూలీలకు కల్పించినట్లు తెలిపారు. మండలంలో వివిధ ప్రాంతాలలో 8211కుటుంబాల ద్వారా 13768మంది కూలీలు పనిచేశారని ఇప్పటివరకు రూ. 7 కోట్ల 59లక్షలు కూలీలకు చెల్లించినట్లు తెలిపారు. ప్రధానంగా చెరువుల పూడిక తీత కందకాల త్రవ్వకాలతో పాటు రహదారుల ఫార్మేషన్ చేపట్టారు. పూర్తి అయిన పనులకు గత 6వారాలు కూలీలకు వేతనాలు చెల్లింపులు జరగలేదు. కేంద్రంలోని బీజేపీ సర్కారు ఉపాధి పనుల్లో పారదర్శకత పేరుతో తెచ్చిన టీసీఎస్ నుంచి ఎన్ఐసి సాఫ్ట్‌వేర్ కింద డిమాండ్ పొందిన ఉపాధి కూలీలు వారంలో 4రోజులు పనులకు హాజరై మిగిలిన 2రోజులు వెళ్లకపోతే వారం రోజుల పాటు ఉపాధి



కల్పించినట్లు జమ చేసుకుంటోంది. ఫలితంగా డిమాండ్ పొందిన కూలీలు 2రోజుల ఉపాధిని వదులుకోవాల్సిన దుస్థితి దాపురించింది. గతంలో రాష్ట్ర ప్రభుత్వం వేసవి అలవెన్సులు, పనికి వెళ్ళిన రోజులు మాత్రమే నమోదు అయ్యేవి. ఉపాధి కూలీల సగానికి పరిమితమైంది. ఉపాధి ప్రదేశాల్లో కూలీల సంరక్షణకు ఉద్దేశించిన సదుపాయాల కల్పనను తుంగలో తొక్కింది. ఫలితంగా కూలీ రూ. 200లు మించి పడడం లేదు. ఉపాధి కూలీల వసతుల కల్పనకు ఇవ్వాల్సిన రూ. 5.87అలవెన్స్‌ను ఉపసంహరించుకుంది. గతంలో ఉపాధి కూలీలు రూ. 30వేసవి అలవెన్స్, మేట్ అలవెన్స్ రూ. 27, త్రాగునీటికి రూ. 5, గడ్డపారకు రూ. 15లు, తట్టా బుట్టకు రూ. 5లు, మజ్జిగకు రూ. 5చొప్పున చెల్లించడం తెలిసిందే. టీసీఎస్ సాఫ్ట్‌వేర్ నుంచి కేంద్రం ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్‌కి మారడంతో కత్తిరింపులకు దిగడం ఆందోళన కలిగిస్తోంది. వీటికి సంబంధించి ఏపీవో అజయ్‌కుమార్ మాట్లాడుతూ.... జన్మన్ రేగ అనే ఎపీపీ గ్రామ పంచాయితీలలో పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, సాంకేతిక సహాయకులు, మేట్లు కూలీలు అందరూ డౌన్‌లోడ్ చేసుకోవచ్చున్నారు. దీనిఒల ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎన్ని రోజులు పనిచేశారు. ఏ పనులలో ఏ అకౌంట్‌లో డబ్బులు జమ అయినవి...? అనే పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు. ఎవరైనా డబ్బులు రాలేదన్న కూడా చూసి తెలుసుకోవచ్చున్నారు. కాకపోతే ఇందులో జాబ్ కార్డు 2 టీఎన్-22-020-023-001/140016 ఫార్‌మెట్‌లో టైప్ చేస్తే పూర్తి వివరాలు వస్తాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కూలీల వేతనాలను చెల్లించడంతో పాటు గతంలో మాదిరిగా వివిధ అలవెన్స్‌లు చెలినంచే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# క్రీస్తు చూపిన మార్గంలో నడుచుకోవాలి: డాక్టర్ పీటర్ సాల్మన్

కొణిజర్ల,జులై02,ప్రభాతవార్త:
ప్రపంచ మానవాళి క్రీస్తు చూపిన మార్గంలో నడుచుకోవాలని నేషనల్ బైబిల్ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ పీటర్ సాల్మన్ కమ్మంలో బైబిల్ ట్రైనింగ్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ కారార్యక్రమం సందర్భంగా అన్నారు. ఇట్టి కార్యక్రమం ప్రముఖ నేషనల్ బైబిల్ కాలేజ్‌చెన్నై వారి ఆధ్వరనయంలో నిర్వహించిన ఆన్‌లైన్ బైబిల్ ట్రైనింగ్ తరగతుల్లో ఖమమ్మం జిల్లాతో పాటు వివిధ జిల్లాలకు చెందిన పలువురు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని తర్ఫీదు పొందారు. ఇట్టి తరగతుల అనంతరం వారికి వివిధ కేటగిరీల్లో డాక్టరేట్, మాస్టర్ బైబిల్ థియోలాజి, బ్యాచిలర్ ఆఫ్ బైబిల్






థియోలాజి సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమం వైరా చర్చి ఆఫ్ క్రైస్టట మిషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలో గల బడ్జెట్ హోటల్ నందు మంగళవారం జరిగిన కార్యక్రమంలో సర్టిఫికెట్లను ప్రముఖ నేషనల్ బైబిల్ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ పీటర్ సాల్మన్, వైరా చర్చి ఆఫ్ క్రైస్ట్ మిషన్ డైరెక్టర్ గొల్లమందల నోవా చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా దైవజనులు డాక్టర్ పీటర్ సాల్మన్ మాట్లాడుతూ దైవసేవకులనుద్దేశించి ప్రసంగిస్తూ ప్రపంచ మానవాళి క్రీస్తు చూపిన మార్గంలో నడుచుకోవడం ద్వారానే ప్రజల మధ్య కుల, మత, పేద,ధనిక వర్గ, వర్ణ వివక్షతలు లాంటి తారతమ్యాలను విడనాడి సమానత్వ భావాన్ని అలవరచుకోవడం సాధ్యమవుతుందని ఉద్బోధించి బైబిల్ ట్రైనింగ్ పొందిన దైవ సేవకులనందరిని అభినందించి మంచి సేవా జీవితాన్ని అలవరచుకొని జీవిస్తూ క్రీస్తు బోధనలను అనేకులకు ప్రకటించాలని ఆకాంక్షించారు.

**తెలంగాణ బైబిల్ కాలేజ్ ఏర్పాటు**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న క్రైస్తవులకు ఉచిత బైబిల్ ట్రైనింగ్ సదుపాయాన్ని కల్పించే సదుద్దేశ్యంతో నేషనల్ బైబిల్ కాలేజ్ చెన్నై వారి ఆధ్వర్యంలో తెలంగాణ బైబిల్ కాలేజ్‌ను వైరా కేంద్రంగా ఏర్పాటు చేశామని, కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ పీటర్ సాల్మన్ ప్రకటించి ఇట్టి బైబిల్ కాలేజ్‌కు కరస్పాండెంట్ నోవాను నియమించి అనుమతి పత్రాలను అందించారు. ఇట్టి బైబిల్ కాలేజ్‌ను తెలంగాణక్రైస్తవ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వైరా చర్చి ఆఫ్ క్రైస్ట్ మిషన్ డైరెక్టర్ డాక్టర్



గొల్లమందల నోవా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన ప్రేమతో అనేకులను క్రీస్తు మార్గంలో నడుపుట కొరకు తెలంగాణ బైబిల్ కాలేజ్‌ను మంజూరు చేసిన నేషనల్ బైబిల్ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ పీటర్ సాల్మన్‌కు వైరా చర్చి ఆఫ్ క్రైస్ట్ మిషన్ తరపున కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

# వైరా మున్సిపాలిటీ 24వ సాధారణ సమావేశం

వైరా,జులై02,ప్రభాతవార్త:
వైరా మున్సిపాల్ కార్యాలయం మీటింగ్ హాల్ నందు చైర్మన్ సూతకాని జైపాల్ అధ్యక్షతన 24వ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు వార్డులో జరుగు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరిపారు. వైరా ఎమ్మెల్యే నిధుల నుండి చైర్మన్ 20 వార్డుల్లో అభివృద్ధి పనుల నిమిత్తం నిధులను మంజూరి కొరకు తీర్మానించి ప్రతిపాదనలు పంపారు. ప్రవేశపెట్టిన ఏజెండా అంశములు కౌన్సిల్ సభ్యులు ఆమోదించి తీర్మానించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ముళ్ళపాటి



సీతారాములు, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, కమీషనర్ చింతా వేణు, మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# విశ్వనాథంకు మాస్ లైన్ నాయకుల నివాళి



కారేపల్లి, జూలై 2, ప్రభాతవార్త :
సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కొత్తగూడెం జిల్లా ఐఎఫ్టీయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఎల్ విశ్వనాథం మంగళవారం అకాల మృతి చెందారు. సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ కారేపల్లి మండల నాయకులు ఇల్లందు 21పిట్ చేరుకొని విశ్వనాథం పార్థివ దేహానికి పూలమాలతో నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ కారేపల్లి మండల నాయకులు గుగులోత్ తేజా నాయక్, రావుల నాగేశ్వరరావు, తాటి పాపారావు, ఠాకూర్, విఠల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్ము చక్రాలతో రహదారిపై తిరిగితే చర్యలు తప్పవు....

కారేపల్లి, జూలై 2, ప్రభాతవార్త :



రహదారుల సంరక్షణ మన అందరి బాధ్యత అని ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లు ఎవరైనా ట్రాక్టర్లకు దమ్ము చక్రాలు బిగించుకొని రోడ్డుపై తిప్పితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఎన్ రాజారాం హెచ్చరించారు. కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఆయన మాట్లాడుతూ.... వ్యవసాయ సీజన్ ఆరంభమైనందున రైతులు దుక్కులు దున్నడానికి ట్రాక్టర్లను ఉపయోగించడం మంచిదే కానీ.... ఆ ట్రాక్టర్లకు ఇంటి వద్ద నుండి దమ్ము చక్రాలు బిగిస్తే రోడ్డుపై ఆ చక్రాలు గీరుకుపోయి, రోడ్డుపైన గుంతలు పడి, రోడ్డు దెబ్బతింటున్నాయన్నారు. అందుకే ట్రాక్టర్ యజమానులు జాగ్రత్తగా ఉండాలని, ప్రజల ఆస్తులకు నష్టం కలిగిస్తే సహించేది లేదని ఎస్ఐ పేర్కొన్నారు. రోడ్లను నష్టపరిచిన ట్రాక్టర్ల యజమానులపై, డ్రైవర్లపై కేసులు నమోదు చేయడమే కాకుండా ట్రాక్టర్లను సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

# కొమరయ్య వర్ధంతి సదస్సు వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

కారేపల్లి, జూలై 2, ప్రభాతవార్త :
నైజాం నిరంకుశ పాలనపై అలుపెరగని పోరాటం చేసిన దొడ్డి కొమరయ్య ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటాడని సింగరేణి మండల న్యూడెమోక్రసీ కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 2న ఖమ్మం జిల్లా కేంద్రంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడు, దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సదస్సు వాల్ పోస్టర్లను మంగళవారం కారేపల్లి మండలం పేరుపల్లిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భూమి... భుక్తి... దేశ విముక్తి కోసం నాటి నైజాం నిరంకుశపు భూస్వామ్య, ధనస్వామ్య, వెట్టిచాకిరి నిర్మూలన కోసం, పోరుబాట పట్టినట్లు తెలిపారు. వానికి భూమి కావాలని మహోత్తర తెలంగాణ, సాయుధ పోరాటమే సరైన మార్గమని రైతు కూలీలను అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేసినట్లు తెలిపారు. 1946జూలై 4న విశ్వ రాక్షసుడైన విసునూరు దేశ్ముఖ్ రామచంద్రరెడ్డి భూస్వామి గుండాల కాల్పులతో దొడ్డి కొమరయ్య అమరుడయ్యాడని, ఆయన ఆశయాలను మనం కొనసాగిద్దామన్నారు. ఖమ్మంలో జరిగే ఆయన వర్ధంతి సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల నాయకులు కే శ్రీనివాసరెడ్డి, వై జానకి, అలెం గురవయ్య, చంద్రయ్య, కోటయ్య, నాగేశ్వరరావు, సంపత్, బైరమల లక్ష్మయ్య, ఆలెం సుగుణ, మంగమ్మ, బుర్ర కోటక్క, వెంకన్న, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

## రైతు మహాజన సమావేశంలో ఎమ్మెల్యే డా.రాఘమయి



**సత్తుపల్లి,జూలై 2, ప్రభాతవార్త:**

రైతుల పక్షపాతిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌లు అన్నారు. మండల పరిధిలోని గంగార రైతు వేదిక వద్ద ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్షుడు మందపాటి వెంకటరెడ్డి



ఆధ్వర్యంలో మంగళవారం రైతు మహాజన సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు బరోసా పథకం పేరుతో రానున్న కాలంలో రైతులకు వ్యవసాయ పంటలు సాగు చేయడానికి ఉపయోగించనున్న ఈ పథకం అమలు చేయడానికి నేరుగా రైతు వేదికల వద్ద రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యమంలో భాగంగా ఎమ్మెల్యే డా. రాఘమయి హాజరై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతులకు ఏ విధమైనటువంటి ఇబ్బందులు కలగకుండా రైతులను పూర్తి స్థాయిలో ఆదుకోవాలనే ధ్యేయంతో రైతు భరోసా పథకాన్ని ప్రవేశ పెడుతున్నారని ఆమె అన్నారు. కొత్తూరు , తుంబూరు గ్రామాల్లోని రైతు వేదికల వద్దప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల అధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య, చిలుకుర్తి కృష్ణమూర్తిల ఆధ్వర్యంలో మహా జన రైతు సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశ పెట్టే రైతు బరోసా పథకాన్ని ఐదు ఎకరాల వరకు ఉన్న రైతులకే రైతు బరోసా ఇవ్వాలని, కొంత మంది రైతులు, 10 ఎకరాల వరకు ఉన్న రైతుల వరకు అమలు చేయాలని కొంత మంది, 15 ఎకరాల వరకు ఉన్న రైతులకు రైతు బరోసా ఇవ్వాలని మరి కొంత మంది రైతులు, కౌలు సాగుదారులతో పాటు భూములు సాగు చేసుకునేవా రందరికీ ఇవ్వాలని మరి కొందరు రైతులు ఈ బరోసా పథకంపై పై వేదిక ల్లో జరిగిన సమావేశాల్లో తమ అభిప్రాయలను రైతులు వెల్లడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నాయక్, జూనియర్ ఇన్స్‌పెక్టర్ రవి, వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు, సత్తుపల్లి, గంగారం, తుంబూరు సీఈవోలు సతీశ్, వీర స్వామి, వెంకట రత్నంలు, ఏఈవోలు, మరియు రైతులు హాజరైన వారిలో ఉన్నారు.

## మెట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**సత్తుపల్లి,జూలై 2, ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ సమీపంలో వేంచేసియున్న శ్రీ



మెట్ట ఆంజనేయ స్వామివారి దేవాలయంలో మంగళవారం భగవద్గీత బృంధం, హనుమాన్ భక్త బృంధం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. సత్తుపల్లి పట్టణానికి చెందిన ఈభక్త బృంధం కర్నాటక రాష్ట్రంలోని మైసూర్‌లోని దత్తపీఠం ఆధ్వర్యంలో భగవద్గీతలోని 700 శ్లోకాలు పఠనం చేసి గణపతి సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా ఈ బృంధం గోల్డ్‌మెడల్‌ను స్వీకరించడం జరిగింది. మెట్టాంజనేయ స్వామివారి ఆలయంలో శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆరోగ్యవంతంగా ఉండాలని, ఆయన సంకల్పం నెరవేరాలని భగవద్గీత, హనుమాన్ భక్త బృంధాలు పారాయణాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొత్తూరు లీల, కంభంపాటి ఉమా, అద్దంకి అశ్విని, కె. మాధురి, వాణి, వేముల శ్యామల, గోశెట్టి సుధారాణి తదితరులున్నారు. భక్తులు అందరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆంజనేయ స్వామివారి ఆలయ కమిటీ బాధ్యులు మల్లూరు అంకం రాజు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు.

# పాదయాత్ర పూర్తై సంవత్సరం అయిన సందర్భంగా సంబరాలు



**కల్లూరు, జులై 02, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గతంలో చేపట్టిన పాదయాత్ర సంవత్సరం పూర్తైన శుభ సందర్భంలో మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇజ్జగాని శ్రీలత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వనుకూరి నర్సిరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు గోను వెంకట కృష్ణ, నాయకులు యరమల నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దేవాలయాలను దర్శించుకున్న పాదయాత్ర బృందం



**కల్లూరు, జులై 02, ప్రభాతవార్త**

మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ రామాలయం నుండి కల్లూరు పెద్ద చెరువు కట్ట మీద ఉన్న శివాంజనేయ స్వామి దేవస్థానంకు 50 మంది భక్త బృందం పాదయాత్రగా వెళుతూ మంగళవారం మార్గ మధ్యంలో శ్రీ కాశ్మీర మహాదేవ క్షేత్రం, రామానగర్ ఆంజనేయస్వామి దేవాలయం, వేణుగోపాలస్వామి దేవస్థానం, తేరి బావి ఆంజనేయస్వామి దేవాలయాలను దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు గురు వెంకట రామయ్య, వి. కిషోర్, శ్రీనివాసరావు, కె. కృష్ణమాచారి, గంగవరం పుల్లమ్మ, కిష్టంశెట్టి నరసింహారావు, బొబ్బిలి పద్మావతి, దండు లక్ష్మయ్య, బందెల మల్లేశ్వరం, బందెల రామ తులశి, ఎండిఒ ఎస్. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## లచ్చన్నగూడెంలో రైతు భరోసా సమావేశం



**వేంసూరు, జూలై 2, ప్రభాతవార్త:**

వేంసూరు మండల పరిధిలోని లచ్చన్నగూడెం గ్రామ రైతు వేదికలో సొసైటీ అధ్యక్షులు గండ్ర సోమిరెడ్డి అధ్యక్షతన మంగళవారం లచ్చన్నగూడెం రైతు వేదికలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో లచ్చన్నగూడెం, మర్లపాడు గ్రామాల రైతులు పాల్గొని తమ తమ అభిప్రాయాలను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఎక్కువ మంది రైతులు సాగు చేసే భూములకే రైతు భరోసా ఇవ్వాలని, పట్టాదారు పాస్ పుస్తకాల ఆధారంగా 10 ఎకరాల వరకు ఉన్న రైతు వరకు రైతు భరోసా ఇవ్వాలని, ఆధార్‌కార్డు ఆధారంగా తెలంగాణ రైతులకు ఇవ్వాలని ఈ పథకాన్ని మే, డిసెంబర్ నెలల్లోనే రైతులకు అందజేయాలని ఇలా అమలు చేసినప్పుడే రైతులకు పెట్టుబడులకు ఉపయోగపడుతుందని వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏడీఏ నర్సింహారావు, ఏవో రామ్మోహన్‌రావు, డిసిఓ ఆఫీస్ అసిస్టెంట్ రిజిస్టర్ ఉషారాణి, ఆడిట్ ఆఫీసర్ వసుమతి, మర్లపాడు డిసిసిబి బ్యాంక్ మేనేజర్ రజిత,సొసైటీ వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ గుత్తా శ్రీనివాసరావు, దూబా శ్రీనివాసరెడ్డి, దాసర కృష్ణారెడ్డి, సోమిరెడ్డి, లచ్చన్నగూడెం సొసైటీ సిబ్బంది, సీఈఓ వై. గోపి, అప్పారావు, రాంపుల్లయ్య, మర్లపాడు, లచ్చన్నగూడెం గ్రామాల రైతులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## తల్లాడలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి

**తల్లాడ, జులై 02, ప్రభాతవార్త**



తల్లాడ మేజర్ గ్రామపంచాయితీలో రహదారులపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) తల్లాడ మండల కార్యదర్శి సత్తెనపల్లి నరేష్ అన్నారు. మంగళవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో తల్లాడలో యువజన సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ఆయన మాట్లాడుతూ తల్లాడ గ్రామ పంచాయితీ ఏర్పడి ఇన్ని సంవత్సరాలు అవుతున్నా కాని గ్రామ పంచాయితీ ఇటు భద్రాచలం, మణుగూరు, కొత్తగూడెం ప్రాంతాలకు వెళ్ళాలన్నా, సత్తుపల్లి, అశ్వారావుపేట, విజయవాడ, విశాఖపట్టణం ప్రాంతాలకు వెళ్ళాలన్నా తల్లాడ జంక్షన్‌గా ఉందని, కానీ తల్లాడలో ఎటువంటి ట్రాఫిక్ సిగ్నల్స్‌గాని, ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు కాని జరగటం లేదన్నారు. మన గ్రామ పంచాయితీ చుట్టు ప్రక్కల ఉన్న వైరా, ఏన్కూరు, కల్లూరు గ్రామ పంచాయితీలలో సెంట్రల్ లైటింగ్, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, కానీ తల్లాడలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగటం లేదన్నారు. వచ్చిన బస్ డిపో, జూనియర్ కాలేజి ఇవన్నీ పోతూ ఉన్నాకాని, ప్రతిపక్షాలు మాత్రం నోరు మెదపటం లేదన్నారు. తల్లాడలో సెంట్రల్ లైటింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్, డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**తల్లాడ, జులై 02, ప్రభాతవార్త**

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఐ. రత్న మనోహర్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన ఆశా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా నీరు కలుషితం జరిగిన అతిసార వ్యాధి సంభవించే అవకాశం ఉందని, కాబట్టి కాచి చల్లార్చిన నీటిని లేదా క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే త్రాగాలని సూచించారు. అతిసార వ్యాధి సోకిన రాకుండా ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. వేడిగా ఉన్న ఆహార పదార్థాలను మాత్రమే తీసుకోవాలనికోరారు. వర్షాకాలంలో ఇంటి పరిసరాలలో ఖాళీ కుండలు, జాడీలు, సీసాలు, టైర్లు, తాగి పడేసిన కొబ్బరి బోండాలు వాటిలో నీరు చేరడం వలన డెంగ్యూ వ్యాధిని కలగజేసే దోమలు వృద్ది చెందుతాయని, వీటిని అరికట్టాలంటే ఇంటి పరిసరాలలో నీటితొట్లు, గాబులు, ఖాళీ సీసాలు, కూలర్లు, టైర్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో సీహెచ్ఓ భాస్కర్, హెల్త్ సూపర్‌వైజర్లు పెద్ద పుల్లయ్య, భద్రమ్మ, పల్లె దవఖానా వైద్యులు, ఎఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాముల్ హానిమన్ వర్ధంతి

**ప్రభాతవార్త, సుబేదారి :**

హోమియో వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హానిమన్ వర్ధంతి మంగళవారం ఒరుగల్లు హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్(ఓహెచ ఎంఎ), ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి ఫిజిషన్స్ (ఐఐహెచ్‌పీ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఓహెచ్ఎంఎ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కే. సుధాకర్‌రావు హోమియో వైద్య పితామహుని చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి నామసాని రాంబాబు మాట్లాడుతూ హోమియో వైద్యాన్ని ప్రజలకు అందించిన డాక్టర్ శామ్యూల్ హానిమాన్ మానావాళికి గొప్ప మేలు చేశారన్నారు.

## జీలశ్వారావుపేట ఎస్సై ఆత్మహత్య యత్నానికి కారకులైన సీఐపై చర్యలు తీసుకోవాలి

### - ఎస్పీని కలిసిన దళిత సంఘాల నాయకులు



కొత్తగూడెం అర్బన్, జూలై 2 - (ప్రభాతవార్త):
జిల్లాలోని అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకునేందుకు పురికొల్పిన దళిత వ్యతిరేకి అధికారి సీఐ జితేందర్‌రెడ్డి, నలుగురు కానిస్టేబుళ్లపై విచారణ జరిపి సర్వీస్ రిమూవ్ చేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా ఎస్పీని కలిసి వినతి పత్రాన్ని అందించారు. సీఐతో పాటు ఆ స్టేషన్‌లో ఉన్నటువంటి నలుగురు కానిస్టేబుళ్ల తనని ఉద్యోగరీత్యా కుల దురంగారంతో అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేసి అవమానాలకు గురి చేసి ఎస్సై స్థాయి అధికారిని కుల దృహంకారం, ప్రాంతీయ బేదంతో కానిస్టేబుళ్లు సైతం పై అధికారి అయినటువంటి సీఐ జితేందర్‌రెడ్డి ప్రోద్బలంతో కనీస మర్యాదలు లేకుండా ఎన్నో విధాలుగా అవమానించే వారని అన్నారు. ఈ అవమానాలు తట్టుకోలేకనే తాను ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు చెప్పున్నారు. వెంటనే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఎస్సైకి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్దెల శివకుమార్, పీక కృష్ణ, మందా హనుమంతు, కనుకుంట్ల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## భావనను అభినందించిన పీవీకే మేనేజర్



కొత్తగూడెం టౌన్, జూలై 2 - (ప్రభాతవార్త):
గత నెల కర్ణాటక రాష్ట్రంలోని బాగల్‌కోట్‌లో జరిగిన ఖేలో ఇండియా ఉషా పోటీల్లో ఉమెన్స్ లీగ్‌లో 45 కేజీల విభాగంలో జిల్లాకు చెందిన భావన పాల్గొని 4వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పీవీకే గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ చేతుల మీదుగా సర్టిఫికెట్ ప్రోత్సాహకం చేసి అభినందించారు. ప్రతీ మనిషికి వ్యాయామం చాలా అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిపూర్ణాచారి, కోచ్ రఘు, భీమ్‌రాజ్, రుద్ర తేజ, ఓం ప్రకాష్‌లు పాల్గొన్నారు.

## ఉన్నతస్థాయి దర్యాప్తు చేయాలి

కొత్తగూడెం టౌన్, జూలై 2 - (ప్రభాతవార్త):



దళిత ఎస్సై ఆత్మహత్యా యత్నానికి కారకులైన వారిపై ఉన్నతస్థాయి దర్యాప్తు చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అశ్వారావుపేటలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకునే విధంగా ఇబ్బందులకు గురి చేసిన అగ్రకుల అధికారులపై తక్షణమే ఉన్నత కమిటీని ఏర్పాటు చేసి ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకొని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నేడు కొమ్మినేపల్లి రైతు వేదికలో ప్రత్యేక మహాజన సభ

కామేపల్లి, జూలై 2, (ప్రభాతవార్త):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకార సంఘంల డైరెక్టర్, రిజిస్ట్రర్, జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు బుధవారం ఉదయం 9గంటలకు కామేపల్లి మండలం కొమ్మినేపల్లి రైతు వేదికలో రైతుబంధు పథకంపై రైతుల సలహాలు, సూచనల కొరకు పీఏసీఎస్ కొండాయిగూడెం సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక మహాజన సభ నిర్వహిస్తున్నట్లు సీఈవో దొడ్డ ముత్తయ్య మంగళవారం తెలిపారు. సభలో కో ఆపరేటివ్ బ్యాంకు ఉన్నతాధికారులు పాల్గొంటారని తెలిపారు. కావున రైతులు పాల్గొని సలహాలు, సూచనలు తెలియజేయాలని కోరారు.

## పీహెచ్‌సీని సందర్శించిన జడ్పీ సీఈవో

### ఆస్పత్రి అభివృద్ధి పనులు పరిశీలన





కామేపల్లి, జూలై 2, (ప్రభాతవార్త):
కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి వినోద్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 23లక్షలతో చేపట్టిన ఆస్పత్రి అభివృద్ధి ఆధునీకరణ పనులను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి పరిసరాల పరిశుభ్రతను కూడా పరిశీలించారు. అనంతరం డా॥ నెల్లూరి చందన ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు శ్రమదానం చేసి చెత్తా చెదారంను తొలగించి వైద్యశాల పరిసరాలను పరిశుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో డా॥ నెల్లూరి చందన, ఆరోగ్య విస్తరణాధికారి బానోత్ దూప్‌సింగ్, వైద్య సిబ్బంది, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, పంచాయితీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సురేష్ కుటుంబానికి కాంగ్రెస్ నేతలు పరామర్శ



కామేపల్లి, జూలై 2, (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామ శివారు కొత్తతండాలో యువజన కాంగ్రెస్ నాయకులు ఆంగోత్ సురేష్ తల్లి ఆంగోతు తులసి మంగళవారం మృతి చెందగా ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, బర్లగూడెం గ్రామ శాఖ



నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండదండలు ఉంటాయని తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు మాలోత్ నరిరామ్‌నాయక్, మాజీ ఉప సర్పంచులు బానోతు బాబు నాయక్, జెల్ల శ్రీనివాస్, నాయకులు భూక్యా బాలు నాయక్, బానోత్ నందు నాయక్, శంకర్‌నాయక్, బానోతు చిన్నా నాయక్, భూక్యా హరి, లక్ష్మణ్ నాయక్, రమేష్, మంగీలాల్, మాలోత్ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## ఉద్యోగ జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలి



నేలకొండపల్లి, జూలై 2 (ప్రభాతవార్త):
రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉద్యోగ జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని నేలకొండపల్లి మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ డిమాండ్ చేసారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ ఇచ్చిన పిలుపు మేరకు నేలకొండపల్లి మండల బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో బీజేపీ, బీజేవైఎం నాయకుల ప్రతినిధి బృందం పలు సమస్యల పరిష్కారం కోరుతూ మంగళవారం స్థానిక మండల తహసీల్దార్ కే.గౌరీశంకర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం, మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో 1:100 ప్రకారం క్వాలీఫై చేయాలని, గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్‌లలో అదనంగా పోస్టులను పెంచాలని, 25వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలని, ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను వాయిదా వేయాలని ఆయన చెప్పారు. అలాగే, అన్ని నియామకాలలో మహిళా అభ్యర్థులకు 33శాతం రిజర్వేషన్‌లు కేటాయించాలని, పోలీసు కానిస్టేబుల్ నియామకాలలో అభ్యర్థులకు ఇబ్బందికరంగా మారిన జీవో 46ను వెంటనే రద్దు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, బీజేవైఎం నాయకులు కట్టెకోల నవీన్, కందరబోయిన గోపి, గండారపు వెంకటేశ్వర్లు, దూదిపాళ్ళ వినయ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం అదృష్టం



నేలకొండపల్లి, జూలై 2 (ప్రభాతవార్త):
పేద ప్రజలకు వైద్య సేవలను అందించడం తన అదృష్టమని నేలకొండపల్లి సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్ వెల్లడించారు. వైద్యం అంటే వృత్తిగా కాకుండా ప్రజలకు ఆరోగ్యపరంగా సేవలు చేయడమేనని ఆయన చెప్పారు. జాతీయ వైద్యుల దినోత్సవంను పురస్కరించుకుని నేలకొండపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నుండు డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్‌ను హస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

నేలకొండపల్లి, జూలై 2 (ప్రభాతవార్త):
నీట్ పరీక్ష ఫలితాలలో జరిగిన అవకతవకలకు నిరసనగా ఈ నెల 4వ తేదీన విద్యార్థి సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరుగనున్న విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని మండల ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఎన్.హరీష్ పిలుపు నిచ్చారు. మంగళవారం సంఘం మండల కమిటి సమావేశం సంఘం నాయకుడు ఎం.ఉదయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో హరీష్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం నీట్ పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. నీట్ పరీక్షల ఫలితాలను రద్దు చేసి తిరిగి పరీక్షలను నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో మ ఎం.ఉదయ్‌కిరణ్, కే.చందు, ఎం.అరవింద్, నరేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలి

**రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ఖమ్మం రూరల్, జులై 2, ప్రభాతవార్త:**
అభివృద్ధిపనుల్లో వేగంపెంచి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రోడ్లుభవనాలు, పంచాయతీరాజ్ శాఖల అధికారులుతో పాలేరు నియోజకవర్గంలో చేపట్టిన పనుల పురోగతి, చేపట్టాల్సిన పనుల ప్రతిపాదనలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖలకు సంబంధించి నియోజకవర్గ పరిధిలో పంచాయితీరాజ్, ఇంజనీరింగ్ శాఖచే నియోజకవర్గ పరిధిలో సిఆర్ఆర్, ఎంఆర్ఆర్, పిఎంజిఎస్‌వై, ఎస్టీఎఫ్, సాట్స్, ఎన్‌హెచ్ఎం, ఎంపిలాడ్స్, డిఎంఎఫ్టి, ఏపిపిసి, పిఎంఏజివై, జిపి వర్క్స్, ఇజిఎస్ తదితర గ్రాంట్ల క్రింద రూ.11904.48లక్షల అంచనాలతో 964పనులు మంజూరుకాగా, 577 పనులు పూర్తయినట్లు, 91 పనులు పురోగతిలో వుండగా, 296 పనులు ఇంకనూ ప్రారంభం కాలేదని తెలిపారు. పురోగతిలో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని ఆయన అన్నారు. రోడ్లు భవనాల శాఖచే ఇతర ప్లాన్, నానప్లాన్, ఆర్డీఎఫ్, ఎస్సీ ఎస్టీఎఫ్, ఎస్టీఎస్టీఎఫ్, సీఆర్ఎఫ్ పద్దుల క్రింద చేపట్టిన పనుల పూర్తికి కార్యచరణ చేసి పనుల పరిస్థితిపై నివేదిక సమర్పించాలన్నారు. పంచాయతీరాజ్‌శాఖ నుండి రోడ్లు భవనాలశాఖ స్వాదీనం చేసుకొనే రోడ్ల ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మంజూరు కావాల్సిన ప్రభుత్వానికి డివియేషన్ కొరకు పంపాల్సిన పనుల వివరాలు సమర్పించాలన్నారు. స్థల సమస్యలు ఉన్న పనుల శాఖల సమన్వయంతో వెంటనే పరిష్కారం చేయాలని ఆయన తెలిపారు. అభివృద్ధి పనులకు స్థల సేకరణకు సహకరించాలన్నారు. ప్రజల నుండి స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపాలన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రాదాన్యత క్రమంలో పూర్తికి చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వెంటనే పూర్తి చేయాలన్నారు. గ్రామసభలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు భూసేకరణ వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌అండ్‌బి ఎస్ఇ హేమలత, ఈఈ వెంకట వేణు, పిఆర్ఇఇ వెంకట్‌రెడ్డి, నియోజకవర్గ మండలాల తహాశీల్దార్లు, పిఆర్, ఆర్‌అండ్‌బి శాఖల డిఇలు, ఏఇలు తదితరులు పాల్గొన్నారు.

# అబూబ్‌మడ్‌లో తుపాకీల మోత

**-మావోయిస్టులకు భద్రత బలగాల మధ్య కాల్పులు**
**-11 మంది మావోయిస్టులు మృతి**
**-కోహ్కామెటా పోలీసు స్టేషన్ పరిధిలో ఘటన**
**-మృతుల సంఖ్య పెరిగే అవకాశం**

**చర్ల, ప్రభాతవార్త :**
మావోయిస్టుల కంచుకోటకు బీటలు వాలుతున్నాయి. శత్రు దర్భేధ్యమైన అబూబ్‌మడ్ ప్రాంతంలో అన్నలను ధీటుగా ఎదుర్కొంటూ భద్రతా బలగాలు దూసుకుపోతున్నాయి. ఈ క్రమంలో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. ఆకురాలే కాలం అన్నలకు కష్టకాలం అని ఇన్నాళ్ళు భావించారు. ఛత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో విస్తారంగా వర్షాలు పడి దండకారణ్యంలో కాలు పెట్టడానికి వీలులేని క్రమంలో మావోలపై పోలీసులు పై చెయ్యి సాధిస్తున్నారనే విషయం స్పష్టమవుతుంది. తాజా ఎన్‌కౌంటర్ బట్టి చూస్తే …
ఛత్తీస్‌ఘడ్‌లో నారాయణపూర్ జిల్లా అబూబ్‌మడ్‌లోని కోహ్కామెటా అటవీ ప్రాంతంలో సోమవారం భద్రతా బలగాలకు మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో 11 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. కోహ్కామెటా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు మావోయిస్టులు సమావేశం అయ్యారన్న సమాచారం మేరకు సమీప అటవీ ప్రాంంలో డీఆర్జీ ఎస్టీఎఫ్ బీఎస్ఎఫ్ ఐటీవీటీ భద్రతా బలగాలు ఉమ్మడి కూంబింగ్ నిర్వహించారు. కూంబింగ్ చేస్తున్న భద్రతా బలగాలకు మావోలు తారసపడడంతో ఇరువురు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల్లో 11 మంది మావోయిస్టులు మృతిచెందగా మరికొంత మంది గాయపడినట్లు ఛత్తీస్‌ఘడ్ పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. మృతిచెందిన మావోయిస్టుల మృతదేహాలను అటవీ ప్రాంతం నుంచి తరలించేందుకు పోలీసు అధికారులు కృషి చేస్తున్నారు.

# వైరల్‌ఫీవర్స్‌పట్ల వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- ప్రతి పీహెచ్‌సీలో అన్నిరకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలి**
**- గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి**
**- భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్**



**అశ్వాపురం, ప్రభాతవార్త, జులై 2 :**
వర్షాకాలం ప్రారంభమైనందున ఆదివాసీ గిరిజన గ్రామాల్లో వైరల్‌ఫీవర్స్ ప్రభలే అవకాశం ఉందని, వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. ఆయన మంగళవారం అశ్వాపురం పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో లేబోరేటరీ, డ్రగ్‌స్టోర్స్‌ను పరిశీలించి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులను కలిసి వైద్యం సక్రమంగా అందుతుందా లేదా అని తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైద్యసిబ్బంది, అధికారులు తాము పనిచేసే ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు స్థానికంగా ఉంటూ ఆదివాసీ గిరిజనుల కుటుంబాలకు వైద్యసేవలు అందజేయాలన్నారు. 24గంటలు గిరిజనులకు అందుబాటులో ఉండాలన్నారు. ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్న వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి ఆస్పత్రికి వచ్చే రోగులపట్ల, ముఖ్యంగా గర్భిణీలపట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ప్రతిఒక్కరికి సరైనవైద్యం అందించాలన్నారు. ప్రతిఒక్క ఆరోగ్యకేంద్రం వద్ద రోగుల ఓపీ రిజిస్టర్‌ను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రతిగిరిజన గ్రామంలో సికిల్‌సెల్ వ్యాదుల గురించి అవగాహన కల్పించాలని, ఖచ్చితంగా వైద్యసిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఎలాంటి జ్వరం అయినా రక్తనమూనాలు సేకరించి మలేరియా ఉన్నట్లయితే పూర్తిచికిత్స అందించి మిగతా వ్యాదుల కోసం టీహబ్‌కు రక్తనమూనాలు పంపించాలన్నారు. రోగుల రిపోర్ట్ వచ్చాక పూర్తిచికిత్స అందేవిధంగా వైద్యసిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. పీహెచ్‌సీలలో అన్నిరకాల వ్యాదులకు మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆశావర్కర్లు గ్రామాల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం వెటర్నరీ ఆస్పత్రిని సందర్శించి అక్కడ పనిచేస్తున్న సిబ్బంది సరైన సమాధానం ఇవ్వకపోవడం వెటర్నరీ అసిస్టెంట్ అనితకు షోకాజు నోటీసు జారీచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం తహాశీల్దార్ స్వర్ణ, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్యపై తీవ్రంగా స్పందించిన మంత్రి తుమ్మల

**ఘటనపై తక్షణమే విచారణ నివేదిక**
**రెవిన్యూ, పోలీస్ అధికారులకు ఆదేశాలు**
**ఖానాపురం హవేలి స్టేషన్‌లో ఫిర్యాదు**
**విచారణ చేపట్టిన ఏసిపి ఎస్వీ రమణమూర్తి**

**క్రైం ఖమ్మం, జూలై 2, ప్రభాతవార్త:**
ఖమ్మం జిల్లా చింతకాని మండలం పొద్దుటూరు గ్రామానికి చెందిన వ్యవసాయ రైతు బోజెడ్ల ప్రభాకర్ ఆత్మహత్య ఘటనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు బాద్యత రైతు కుటుంబానికి చెందిన బోజడ్ల వీరభద్రయ్య మంగళవారం ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు విచారణ చేపట్టారు. ఖమ్మం కలెక్టరేట్ సమీపంలోని ఓ మామిడితోటలో సోమవారం రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ మేరకు వ్యవసాయశాఖ మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి తుమ్మల ఈ సంఘటన జరిగిన తీరుపై మంగళవారం తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు తక్షణమే విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశించారు. ఖమ్మంనగర ఏసిపి ఎస్వీ రమణమూర్తి ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి ఫిర్యాదు వివరాల ఆధారంగా రైతు ఆత్మహత్య సంఘటనపై దర్యాప్తు చేపట్టారు.

# నిర్వాసిత రైతుల డిమాండ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

**- మణుగూరు పీసా గ్రామసభలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ అధికారి సుమ**

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 2 :**
మణుగూరు ఓపెన్‌కాస్ట్ విస్తరణ కోసం గిరిజన రైతుల భూములను సేకరించడం జరుగుతుందని, నిర్వాసిత రైతుల డిమాండ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ అధికారి సుమ అన్నారు. మంగళవారం మణుగూరు మండలం కొమ్ముగూడెం గ్రామంలో భద్రాచలం ఐటీడీఏ పీవో, మణుగూరు మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ బి.రాహుల్ సమక్షంలో సింగరేణి, రెవెన్యూ, మున్సిపాలిటీ, ఆదివాసీ నాయకులు, నిర్వాసిత రైతులతో కలిసి ఏర్పాటుచేసిన పీసా గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. మణుగూరు ఓపెన్‌కాస్ట్ విస్తరణకు 800ఎకరాల భూమిని గిరిజన రైతుల నుంచి తీసుకోవడం జరుగుతుందని ఈ విషయాన్ని రైతులతో చర్చించామని, వారు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఎకరాకు రూ.20లక్షలు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని రాతపూర్వకంగా హామీ ఇవ్వాలని కోరుతున్నారని అన్నారు. రైతులు చేసిన డిమాండ్లను పై అధికారుల దృష్టికి తీసుకొనివెళ్లి మరోసారి గ్రామసభ ఏర్పాటుచేస్తామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో మణుగూరు తహాశీల్దార్ రాఘవరెడ్డి, సింగరేణి అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో పనిచేయాలి

**- అశ్రద్ధవహిస్తే సహించేదిలేదు**
**- ముంపు ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలి**
**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 2 :**
పినపాక ఏజెన్సీలో పనిచేసే అధికారులు ప్రతిఒక్కరు నిబద్ధతతో పనిచేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం(ప్రజాభవన్)లో పినపాక నియోజకవర్గ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మంచిపేరు తీసుకువచ్చే విధంగా పనిచేయాలన్నారు. ముంపు ప్రాంతాలను ముందస్తుగా గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. వరదముంపుకు గురైన బూర్గంపాడు, అశ్వాపురం, పినపాక, మణుగూరు మండలాలలో వర్షపాతం నమోదయ్యే సమయంలో పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేయాలని ఇప్పటి నుంచే ప్రత్యేకమైన ప్రణాళికలు తయారుచేసుకొని అధికారులందరూ సమన్వయంతో ఉండాలని, ఎలాంటి ప్రాణనష్టం రానివ్వకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. పేదలను, రైతులను ఎట్టిపరిస్థితుల్లో ఇబ్బందులు పెట్టవద్దన్నారు. యుద్ధప్రాతిపధికన ధరణి పెండింగ్ సమస్యలను పూర్తిచేయాలన్నారు. పినపాక నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ అధికారులు ప్రజలకు న్యాయం చేయాలని, అశ్రద్ధవహిస్తే సహించేదే లేదని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ విద్యాచందన, ఆయా మండలాల తహాశీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మణుగూరు మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.